# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
05-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 277
పేజీలు : 10

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి. అష్టమి తె.12.59 వరకు, నక్షత్రం: పుష్యమి, ఉ:10.29 వరకు, వర్జ్యం: ఉ.12.49-02.37 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.08-04.53 వరకు, రాహుకాలం: సా.04.14-05.39 వరకు




## 80 కోట్ల మంది పేదలకు ప్రయోజనం

దేశంలో మరో ఐదేళ్ల పాటు ఉచిత రేషన్..

ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు

ప్రధాని నరేంద్ర మోడీ

**రాయ్‌పూర్, నవంబర్ 4 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన ప్రకటన చేశారు. ఉచిత రేషన్ పథకాన్ని ..మిగతా 2లో

## కలిసి పోరాడేందుకు సిద్ధం

ప్రధాని అభ్యర్థిని ప్రకటిస్తే ఐక్యత దెబ్బ తింటుంది

కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



న్యూఢిల్లీ, నవంబర్ 4 : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీకి పోటీగా ప్రతిపక్ష కూటమి 'ఇండియా' తరపున ప్రధాని అభ్యర్థిని ప్రకటించడానికి కాంగ్రెస్ వ్యతిరేకమని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అలా ప్రకటిస్తే కూటమి ఐక్యత దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు శనివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖర్గే మాట్లాడుతూ.. ముందుగా ఎన్నికలకు వెళ్లడం మంచిదని, ఆ తర్వాత పార్టీలు సమావేశమై అభ్యర్థి ఎవరనేది ..మిగతా 2లో

## కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్

లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించారు

కాళేశ్వరం ప్రాజెక్టుకు అంధకార భవిష్యత్తుగా మారింది

బ్యారేజీ నాణ్యత, నిర్మాణ లోపాల వల్లే దెబ్బతింది

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

మేడిగడ్డ డ్యామ్‌ను పరిశీలించిన కిషన్‌రెడ్డి, ఈటల, లక్ష్మణ్

వివరాలు.. 2లో

# విజయం సాధిస్తాం



వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



సెంటిమెంట్ దేవాలయంలో పూజలు చేసిన కేసీఆర్, హరీష్

నామినేషన్ పత్రాల సమర్పణ, వేద పండితుల ఆశీర్వచనం

కోనాయిపల్లి వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు

భారీగా వచ్చిన గులాబీ దళం

**సిద్దిపేట, నవంబర్ 04, (మనం ప్రతినిధి):** కేసీఆర్ ఇష్టదైవం కోనాయిపల్లి వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించి నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచారు. అనాదిగా వస్తున్న సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు కోనాయిపల్లి వెంకటేశ్వరుడి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు ..మిగతా 2లో

### సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఖరారు..

పక్షం రోజుల్లో 54 నియోజకవర్గాల్లో ప్రచారం



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీ అభ్యర్థులకు ..మిగతా 2లో



## కేసీఆర్, ఓవైసీలు పిరికిపందల్లా తోక ముడిచారు

బీజేపీకి భయపడే ఎంఐఎం తొమ్మిది సీట్లకే పరిమితమైంది

బీఆర్ఎస్ ను గెలిపించేందుకు మజ్లిస్ తంటాలు

పాతబస్తీలో సభ పెడితే నా భార్యను చంపుతానని బెదిరించినా భయపడలే..

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

జూబ్లీనగర్‌లో పెద్ద ఎత్తున బీజేపీలో చేరిన నాయకులు

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 4 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిరికిపందల్లా తోకముడిచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. బీజేపిని నేరుగా ఢీకొనలేక ఆ ఇద్దరు నేతలు పరస్పర ఒప్పందంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. తెలంగాణ అంతటా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను ప్రకటించి సత్తా చాటుతామని ప్రగల్భాలు పలికిన ఒవైసీ ..మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు



రూ.450 కోట్ల నగదు, బంగారం, వెండి స్వాధీనం

ఓటర్లలో విశ్వాసం నింపేందుకు పలుచోట్ల ఫ్లాగ్ మార్చ్

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 4 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సంఘం ప్రత్యేక బృందాలు ఇప్పటివరకు దాదాపు రూ.450 కోట్ల నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్ రాజ్ తెలిపారు. అన్ని జిల్లాల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల వాహనాల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అదనపు కేంద్ర బలగాలు పలు జిల్లాలకు చేరుకుని ఓటర్లలో విశ్వాసం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించాయి. రైతుబంధు పంపిణీపై ఎలాంటి ప్రతిపాదన రాలేదని ఆయన విలేకరులతో అన్నారు. అదేవిధంగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన నోటీసుపై ప్రగతి భవన్ నుండి సమాధానం ..మిగతా 2లో

## గూడెం గులాబీమయం



సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం

వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు

వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి):** కొత్తగూడెంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం ముస్తాబయింది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. కెసిఆర్ ప్రసంగించే సభ స్థలితోపాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కెసిఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కెసిఆర్ కు స్వాగతం పలికే భారీ కటౌట్లతోపాటు ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది. నియోజకవర్గ మొత్తం అడుగడుగునా గులాబీ మాయమైంది. సభకు సుమారు 80వేల మందిని ..మిగతా 2లో

## సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా

కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం

నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మీడియా సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

వివరాలు.. 7లో



## ఐదేళ్ల భవిష్యత్తుకి 23 రోజులు కష్టపడండి

## ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రాలు

వివరాలు.. 7లో

### మంచిమాట

కోపం హద్దులు
దాటుతున్నప్పుడు
మాటలతో సమాధానాన్ని
ఎప్పుడూ చెప్పకండి.
మీ మౌనానికి మించిన
సమాధానం
మరొకటి లేదు.

శుభోదయం







## కలిసి పోరాడేందుకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించుకోవచ్చన్నారు. దీనివల్ల ఎన్నికలను ఐకమత్యంతో ఎదుర్కోవచ్చని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల్లో పడి ఇండియా కూటమిని కాంగ్రెస్ పట్టించుకోవట్లేదంటూ బీహార్ సీఎం నితీశ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, అసెంబ్లీ ఎన్నికలు పార్టీకి కీలకమైనవని వివరించడానికి నితీశ్ కుమార్తోపాటు కూటమి భాగస్వాములందరితోనూ మాట్లాడుతున్నామని తెలిపారు. బీజేపీతో పోరాడాలంటే ప్రతిపక్షాలన్నీ ఒక జట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)తో పొత్తుకు తమ పార్టీ రాష్ట్ర యూనిట్లు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పిన ఆయన.. కేరళలో కాంగ్రెస్, వామపక్షాలు బద్ధ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో మాత్రం కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయని, ఆప్‌ను సైతం అలానే పరిగణించవచ్చని ఆయన తెలిపారు.

## 80 కోట్ల మంది పేదలకు ప్రయోజనం

(మొదటిపేజీ తరువాయి)

మరో ఐదేళ్లపాటు పొడిగిస్తున్నట్లు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ప్రధాని మోడీ ప్రకటించారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందించే పథకాన్ని వచ్చే ఐదేళ్లపాటు బీజేపీ ప్రభుత్వం పొడిగించాలని నిర్ణయించుకున్నట్లు మోడీ తెలిపారు. మోసం తప్ప పేదలకు కాంగ్రెస్ ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదలను గౌరవించ లేదన్నారు. పేదల బాధలు వారికి ఎప్పుడూ అర్థం కావన్నాడు. అందుకే కాంగ్రెస్.. అధికారంలో ఉన్నంత కాలం పేదల హక్కులను దోచుకుని తిని నాయకులంతా తమ ఖజానాను నింపుకున్నారంటూ మండి పడ్డారు. 2014లో ప్రభుత్వం వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. పేదరికాన్ని నిర్మూలించగలమని విశ్వాసం కలిగించామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 13.5 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని మోడీ అన్నారు. పేదరికం నుంచి బయటపడిన వారే నేడు మోదీకి కోట్లాది దీవెనలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడు తన పేదరికాన్ని అంతమొందించే అతిపెద్ద సైనికుడిగా మారి మోడీకి తోడుగా ఉండేలా కొత్త విధానాలను రూపొందించామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎంతో ఓర్పు, నిజాయితీతో పని చేసింది. మోడీకి ప్రజా సేవకుడు.. మీ అందరికీ సోదరుడు.. అతనో పేదవాడని అభివర్ణించుకున్నాడు. దేశంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా పేదలకు ఉచిత రేషన్ అందేలా బీజేపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రధాని అన్నారు. అందుకే వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ సౌకర్యం కల్పించామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహాదేవ్ పేరును కూడా వదిలిపెట్టలేదని ప్రధాని అన్నారు. కేవలం 2 రోజుల క్రితం రాయ్‌పూర్‌లో భారీ చర్య తీసుకోబడింది, భారీగా డబ్బు కుప్ప దొరికింది. ఛత్తీస్‌గఢ్‌లోని పేదలు, యువతను దోచుకుని కూడబెట్టిన ఈ డబ్బు స్పెక్యులేటర్లు, జూదరులకు చెందినదని ప్రజలు చెబుతున్నారు. ఈ డబ్బుల తంతు ఛత్తీస్‌గఢ్‌కు వెళుతున్నట్లు మీడియాలో వస్తోంది. దుబాయ్లో కూర్చున్న ఈ స్కామ్ నిందితులతో ఛత్తీస్గఢ్ ప్రజలకు ఎలాంటి సంబంధాలున్నాయో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చెప్పాలని ప్రశ్నించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం దేశంలోని 80 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ను అందజేస్తుంది. డిసెంబర్ 2022లో ఈ పథకం ఒక సంవత్సరం పాటు పొడిగించబడింది. ఈ పథకం వల్ల కేంద్ర ప్రభుత్వంపై ఏటా రూ.2 లక్షల కోట్ల అదనపు భారం పడుతోంది. పేదలు రేషన్ కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. గత ఏడాది కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్ జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం, ప్రభుత్వం బియ్యం, గోధుమలు, ముతక ధాన్యాలను వరుసగా కిలోకు రూ. 3,2,1 చొప్పున అందజేస్తుందని చెప్పారు. డిసెంబర్ 2023 వరకు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతకుముందు సెప్టెంబర్ 2022లో ప్రభుత్వం ఈ పథకం గడువును మూడు నెలల పాటు డిసెంబర్ 31 వరకు పొడిగించింది. కోవిడ్ సమయంలో పేద ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 28 నెలల్లో ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ కోసం రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి**

**నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు**



హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు, నవంబర్4 (మనంన్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మేళ్ళచెర్వుత మండలాల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి శనివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్దపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు కోలపూడి దయాకర్, వారి అనుచరులు మేళ్ళచెర్వు మండలం కందిబండ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చనరవి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, రాజానాయక్, నాయకులు జక్కుల మల్లయ్య, కోలపూడి యోహాన్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, బంటు సైదులు, ఎస్‌కే. సైదా, ఉద్దండు, ఫరీద్, మేళ్ళచెర్వు జెడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవింద్‌రెడ్డి, ఓబీసీ ఛైర్మన్ రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వర్కిగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, యువజన సంఘం నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# విజయం సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. 1985 నుండి తనకు అచ్చొచ్చిన కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రతీ పనిని నిర్వహిస్తున్న కేసీఆర్ బాటలోనే మంత్రి హరీష్‌రావు సైతం అతి ముఖ్య కార్యక్రమాలను, ముఖ్యంగా ఎన్నికల సమయంలో నామినేషన్ పత్రాలకు పూజలు ఇక్కడి నుండే నిర్వహించడం కొనసాగుతూ వస్తుంది. ఇదే క్రమంలో ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు గాను శనివారం 11:30 గంటల సమయంలో వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశ్యామల యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన కేసీఆర్ మరుసటి రోజైన శనివారంనాడు నేరుగా కోనాయిపల్లి వెంకటేశ్వరుని సన్నిధికి చేరుకొని మంత్రి హరీష్‌రావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 9వ తేదీన కేసీఆర్ మొదటగా గజ్వేల్, తదుపరి కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనుండగా మంత్రి హరీష్‌రావు 9వ తేదీన సిద్దిపేటలో నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

### భారీ బందోబస్తు

కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోకి ఎవరూ రాకుండా ఉండేందుకు చుట్టూ బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. కోనాయిపల్లి గ్రామస్తులు, సిద్దిపేట నుండి వచ్చిన ముఖ్యులను మాత్రమే చుట్టూ బారికేడ్ల వెనుక వైపుకు అనుమతించారు.

### కేసీఆర్ అభివాదం

నామినేషన్ పత్రాల ప్రత్యేక పూజల కోసం వెంకటేశ్వర సన్నిధికి చేరుకున్న కేసీఆర్‌కు నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ తన కాన్వాయ్ నుండి దిగి దిగగానే హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ నినదించగా వారికి అభివాదం చేస్తూ కేసీఆర్ ముందుకు కదిలారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజల కోసం రంగధాంపల్లి మీదుగా కోనాయిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు పట్టణ 3వ వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. లాంగ్ లీవ్ కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ... ముద్రించిన బ్యానర్లను చేత పట్టి గులాబీ పూలతో ఘన స్వాగతం పలికారు.

### 1985 నుంచీ సంప్రదాయంగా..

కేసీఆర్ 1985 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే సమయంలో కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఎన్నికల్లో గెలవడంతో కోనాయిపల్లి ఆలయం ఆయనకు సెంటిమెంట్గా మారింది. 1989, 1994, 1999, 2004, 2009, 2014, 2018.. ఇలా ప్రతి ఎన్నికలో ఆయన ఈ ఆలయంలో పూజలు చేశాకే నామినేషన్ వేస్తూ వచ్చారు. మంత్రి టి.హరీశ్‌రావు నామినేషన్కు ముందు కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశాకే నామినేషన్ వేస్తున్నారు.

## సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఖరారు..

(మొదటిపేజీ తరువాయి)

మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై.. అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తాజాగా మరో పక్షం రోజులకు సంబంధించిన ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 13 నుంచి 28 వరకు 54 సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు.

సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ నెల 9 నుంచి 12 వరకు పలు నియోజకవర్గాల్లో జరిగే సభలకు హాజరవనున్నారు. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లను దాఖలు చేయనున్నారు.

25వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ మొత్తానికి కలిసి ఒకేచోట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. 13న ఉమ్మడి ఖమ్మంలోని దమ్మపేట, బూర్గంపాడు, నర్సంపేట్లో, 14న పాలకుర్తి, హాలియా, ఇబ్రహీంపట్నం, 15న బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్, 16న ఆదిలాబాద్, బోథ్, నర్సాపూర్, నిజామాబాద్ రూరల్, 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల, 18న చేర్యాల, 19న అలంపూర్, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూర్, స్టేషన్ ఘన్పూర్, నకిరేకల్, నల్లగొండ, 21న మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట, 22న తాండూరు, కొండంగల్, మహబూబ్నగర్, పరిగి, 23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్ చెరు, 24న మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి, 25న గ్రేటర్ హైదరాబాద్లో భారీ సభ నిర్వహించనున్నారు. సీఎం కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్ 28న సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగించనున్నారు.

# కేసీఆర్, ఓవైసీలు పిరికిపందల్లా తోకముడిచారు

(మొదటిపేజీ తరువాయి)

మాట తప్పి పిరికిపందలా పారిపోయారని విమర్శించారు. కేసీఆర్ మామను మళ్లీ సీఎం చేసేందుకు యూ టర్న్ తీసుకుని పాతబస్తీలోని తొమ్మిది స్థానాలకే పరిమితమైన పిరికిపంద ఒవైసీ అని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓట్లు, సీట్ల కోసం వావివరసలను మార్చేసి కేసీఆర్‌ను మామ అంటూ సంబోధిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బండి సంజయ్ ఈరోజు జూబ్లి నగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కరీంనగర్ రూరల్ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన రేగుల రమేశ్, పూజల రాజేశం, ఆకుల శ్రీనివాస్ సహా పలువురు బీజేపీలో చేరారు. వారికి సంజయ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్‌లో బీజేపీ గెలవడం తథ్యమని ముఖ్యమంత్రి కేసీఆరే చెబుతున్నాడు, అందుకే బీఆర్ఎస్ అభ్యర్థికి చాలారోజుల పాటు బి.ఫాం కూడా ఇవ్వలే దన్నారు. ఇది తెలిసే ఓట్ల కోసం, అసెంబ్లీ సీటు కోసం ఎంఐఎం టోపీ పెట్టుకుని దారుస్సలాం పోయి ఒవైసీకి మోకరిల్లిన చరిత్ర బీఆర్ఎస్ అభ్యర్థిదని విమర్శించారు. కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్‌లో 30 సీట్లు ఎంఐఎంకు కేటాయించి గెలిపించడంతోపాటు మేయర్ పదవిని కూడా ఆ పార్టీకే కేటాయించేందుకు అంతర్గతంగా ఒప్పందం కుదుర్చుకున్నారని సంజయ్ ఆరోపించారు. అందులో భాగంగానే గులాబీ జెండాను పక్కనపెట్టి పచ్చ జెండా పట్టుకుని పచ్చటోపీ పెట్టుకుని మసీదులకు పోయి నమాజ్ చేస్తున్నారన్నారు. ఓట్ల కోసం దేనికైనా దిగజారే వ్యక్తిత్వం గంగుల కమలాకర్‌దని ఆరోపించారు. తాను ఏనాడూ ఓట్ల కోసం దిగజారలేదని, నేను కూడా ఆయన మాదిరిగా పచ్చ టోపీ పెట్టు కుని, పచ్చ జెండాను పట్టుకుని మసీదులకు వెళ్లి ఉంటే 2014, 2018 ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యేవాడినన్నారు. కానీ ఆ పనిచేయలేదని, ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేయలేనని, హిందూ ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నానని, తాను గెలిస్తే హిందు త్వ సిద్ధాంతంతో గెలిచిన ఎమ్మెల్యే అని గర్వంగా చెప్పుకుంటానని స్పష్టం చేశారు. తెలంగాణలో 12 శాతమున్న ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చి పాతబస్తీలో ఎంఐఎం సీట్లను గెలుచుకుంటుంటే... 80 శాతమున్న హిందూ ఓటర్లను ఏకం చేసి ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదని సంజయ్ ప్రశ్నించారు. అందుకోసమే తాను పనిచేస్తున్నానన్నారు. పాతబస్తీలో సభ పెడితే తన భార్యను చంపేస్తా మని, పిల్లలను కిడ్నాప్ చేస్తామని తనను గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ చేసి హెచ్చరించారని, అయినా తాను భయపడలేదని, పాతబస్తీలో వేలాది మంది సభ పెట్టి గర్వంగా కాషాయ జెండా సత్తా చాటానని సంజయ్ వ్యాఖ్యానించారు. పాతబస్తీలో భాగ్యలక్ష్మి ఆలయం ఎక్కడుందనిఒకనాడు హేళన చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలను అదే భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు రప్పించి పూజలు చేసేలా చేసిన ఘనత బీజేపీదేనన్నారు.



# అవినీతి పరుడు కేసీఆర్

**అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకుంటే..**

**పట్టుమని పది రోజులు కాకముందే కుంగిపోయింది**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**లక్ష్మీపురం, మేడిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

ముదిగొండ, నవంబర్ 4 (మనం న్యూస్): దేశంలో పెద్ద అవినీతి పరుడుగా సీఎం కేసీఆర్ ఎదిగాడని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మాణం ఆశాస్త్రీయంగా జరుగుతుందని అసెంబ్లీలో ఆనాడే చెప్పానన్నారు. అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకుంటే పట్టుమని పది రోజులు కాకముందే కుంగిపోయిందని విమర్శించారు. శనివారం ఆయన ముదిగొండ మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం, మేడేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ పటిష్టంగా ఉందన్నారు. ఎన్నో వరదలకు తట్టుకుందని, కాళేశ్వరం ఎలాంటి వరదలూరాకుండానే కుంగడం బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, డొల్లతనాన్ని బయటపెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరిట లక్ష కోట్ల రూపాయలను గోదావరిలో పోసి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి వదిలించుకోవడమే ఇప్పుడు మనం చేయాల్సిన పని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించి ప్రజల ప్రభుత్వం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేసిన పాదయాత్రలో ప్రతి ఒక్కరూ ఇదే కోరుకున్నారని తెలిపారు. కల్లు తాగిన కోతుల్లాగా లాగా రాష్ట్రం మీద పడిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఈ ఎన్నికల్లో ఓట్లు పొందడానికి ప్రజలను మభ్యపెట్టడానికి గోబల్స్ ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో దొరల ప్రభుత్వాన్ని ఇక రానివ్వబోమని, ప్రజల ప్రభుత్వం తీసుకొస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిన ప్రతి పైసానూ రికవరీ చేస్తామన్నారు. అద్భుతాలు సృష్టించాం. ప్రజలకు అన్ని చేశా మని బిఆర్ఎస్ పాలకుల మాటలు వింటుంటే నవ్వాలో? ఏమనలో అర్థం కావడం లేదన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలకులు రాష్ట్ర సంపద దోచుకుని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశా రన్నారు. రాష్ట్ర సంపదను లూటీ చేసిన బీఆర్ఎస్ పాలకులు కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లు ఏం చేసిందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కండ్లు, చెవులు, మెదడు ఉంటే బిఆర్ఎస్ పాలకులకు కాంగ్రెస్ ఏం చేసిందో కనిపిస్తుందన్నారు. ముదిగొండలో పంటలు పండడానికి పారుతున్న ప్రతి నీటిబొట్టు కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఫలితమేనన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పంటలు పండి ఐదు వేళ్ళతో అన్నం తింటున్న వాళ్లు కాంగ్రెస్ ఏం చేసింది అనడం దౌర్భాగ్యమన్నారు. రోడ్లు, బడులు కట్టించింది, ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదలు మూడు పూటలు తినాలని రేషన్ దుకాణాల ద్వారా 9 నిత్యావసర సరుకులు ఇచ్చిందన్నారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ఇచ్చింది, వందరోజుల ఉపాధి హామీ పని కల్పించింది, పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించడానికి రాజీవ్ ఆరో గ్యశ్రీ కార్డు ఇచ్చింది, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవ డానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తీసుకొచ్చింది, మహిళా సమభా వన సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కండ్లు ఉన్న మీకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇవన్నీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అమ్మహస్తం పథకాన్ని అటుకెక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ తమది సంక్షేమ ప్రభుత్వం అంటే ఎట్లా? నమ్మాలన్నారు. ఆడపిల్లలు చదువుకోవడానికి, పెళ్లి చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల పదహారు వేలు ఇచ్చే పథకాన్ని చంపేసి సీఎం కేసీఆర్ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాన్ని తెచ్చి లక్ష రూపాయలు ఇవ్వడం ఇదెక్కడి న్యాయమన్నారు. రెండు లక్షల పథకాన్ని లక్ష కుదిరించడమేనా బంగారు తెలంగాణ పాలన? అని ప్రశ్నించారు. పింఛన్లు ఆలుమగలకు కాకుండా మొగుడికి ఇస్తే పెళ్ళానికి, పెళ్ళానికి ఇస్తే మొగుడికి కోత పెట్టడం ఇదేమి పాలనన్నారు. ధనిక రాష్ట్రంలో ప్రజల ఆదాయం పెరగాలి కానీ, ప్రజలకు ఇచ్చే దాంట్లో కోతలు కోసి అభివృద్ధి, సంక్షేమం చేశామని గొప్పలు చెప్పుకుంటే ఎట్లా? అని ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన ఐదు లక్షల కోట్ల అప్పు, 18లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఏమైం దన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ బిఆర్ఎస్ పాలకుల అవినీతి వల్ల ఇప్పుడు పనికి రాకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్న 6గ్యారంటీ కార్డులు చాలా విలువైంది భద్రపరచుకోవాలని కోరారు. కులమత రాజకీయాల కతీతంగా అందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు.

## కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్

హైదరాబాద్, నవంబర్ 4 (మనం న్యూస్): కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అంధకార భవిష్యత్తుగా మారిందని వ్యాఖ్యానించారు. శనివారం కూలిన మేడిగడ్డ డ్యామ్‌ను బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎంపీ లక్మణ్ పరిశీలించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ నాణ్యత, నిర్మాణ లోపాల వల్లే దెబ్బతిందన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న కేంద్ర జలవిద్యుత్ నిపుణులకు లేఖ రాశామన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు వచ్చి చాలా తీవ్రమైన అంశాలను అందులో చేర్చారనిత తెలిపారు. అన్నారం బ్యారేజీ కింద ఉన్న పైర్ల నీరు నాణ్యత లోపించి వథాగా పోతోందన్నారు. ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిల్వ లేదన్నారు. వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలు, ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నా.. ప్రాజెక్టు నిర్మాణం శాస్త్రీయంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇంజనీర్ అవతారమెత్తి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు వరంగా మారిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సీబీఐ విచారణకు అంగీకరించాలి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గోదావరి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు 20 అంశాలపై డేటా అడగగా, రాష్ట్ర ప్రభుత్వం 11 అంశాలపై మాత్రమే నివేదిక ఇచ్చిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ముక్కు నెలకు రాసి ప్రజలకు క్షమాపణ కోరాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేదనడం కేంద్ర ప్రభుత్వం చీఫ్ ట్రిక్ అని అన్నారు. అదంతా కుట్ర మాత్రమే.. గతంలో బాగుంది అని ఇప్పుడు ఇలా చెప్పుతే ఎలా? అని ప్రశ్నించారు.

## గూడెం గులాబీమయం

(మొదటిపేజీ తరువాయి)

తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలోని వార్డులలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభా స్థలికి తరలించేందుకు సర్వసన్నద్ధమయ్యారు. ఈ భారీ బహిరంగ సభకు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, ద్విచక్ర వాహనలు, ఆటో,కార్ల ర్యాలీల ద్వారా పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ శక్తుల కృషి చేస్తున్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పార్టీ శ్రేణులు. వేలాదిగా తరలి రానున్న ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సభ పూర్తయ్యాక ప్రజలను ఇండ్లకు చేర్చేలా నాలికలు రూపొందించారు. సభ ప్రాంగణంలో ప్రజలు కార్యకర్తలకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. స్టేడియంలో 150 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తలకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టారు. సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తల కోసం రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లను సిద్ధం చేసి ఉంచారు. వాలంటీర్ల ద్వారా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించేలా స్టేడియం లోపల బయట 8 భారీ ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయించారు.

## కోరుట్ల గడ్డమీద కాషాయ జెండా ఎగరేస్తా

**నాది లోకల్ : ఎంపి ధర్మపురి అరవింద్**



కోరుట్ల, నవంబర్ 4 (మనం న్యూస్) : కోరుట్ల గడ్డమీద కాషాయ జెండా ఎగరవేస్తానని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు. శనివారం కోరుట్ల పట్టణంలోని చిన్న తోటవాడ ప్రాంతంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాది లోకల్ నేను కోరుట్ల వాసిని మా అమ్మమ్మ గ్రామం కోరుట్ల పట్టణం అని పేర్కొన్నారు. ఎవరో కొంతమంది పని కట్టుకొని నాది నాన్ లోకల్ అని వాదించే వారికి కనీస అంకిత జ్ఞానం లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు కోరుట్ల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలు తనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్ల అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, కోరుట్ల పట్టణ అధ్యక్షులు దాసరి రాజ శేఖర్, కోరుట్ల బిజేవైయం అధ్యక్షులు కలల సాయి చందు ఇన్జార్జి యాదగిరి బాబు, కోరుట్ల మున్సిపల్ మాజి చైర్మెన్ ఇన్చార్జి శీలం వేణుగోపాల్ పీసరి నరసయ్య, తిరుమలవస్ సుధావేణి మహేష్, పోదుగంటి శ్రీనివాస్, మెలుమురి మురళి, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, బిజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్స్ మాడవేని నరేష్, జయలక్ష్మి, అలేఖ్య, పెండెం గణేష్, సునితా, మహిళా మోర్చా పద్మ, స్వప్న, పూర్ణిమ చౌదరి, మహిళా మోర్చా కార్యవర్గం, కోరుట్ల పట్టణ బిజేవైయం కార్యవర్గ ంలోకి బిఆర్ఎస్ పార్టీ నుండి బిజేపిలోకి కస్తూరి లక్ష్మినారాయణ, బెక్కం అశోక్, జువ్వాజి రమేష్, హనుమల్ల అశోక్, ఆరెపల్లి మహేష్, జువ్వాజి గణేష్, రవి, కోండూరి గంగాధర్, యువకులు, రైతు సమన్వయ సభ్యుడు గుంట మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చింది. అదే ఎన్నికల కమిషన్‌కు పంపబడిందని ఆయన తెలిపారు. శుక్రవారం వరకు ఎంసీసీ ఉల్లంఘనలకు సంబంధించి 256 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా వీటిలో బీఆర్ఎస్‌పై 30, కాంగ్రెస్‌పై 16, బీజేపీపై ఐదు, బీఎస్పీపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని సీఈవో తెలిపారు. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనపై పోలీసుల నుంచి నివేదిక కోరామని, తాము కూడా సమర్పించామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కేసీఆర్‌తోనే అభివృద్ధి

- ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



ములుగు, నవంబర్ 04, (మనం న్యూస్) : దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్‌లు అన్నారు. శనివారం రోజున మండల కేంద్రమైన అధ్యాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని, నియోజకవర్గం గతంలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే బిఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, ఏఎంసి వైస్ ఛైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపిటిసి లింగారెడ్డి, హరిబాబు, రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, బాపురెడ్డి, సర్పంచ్ రామచంద్రంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక అసెంబ్లీకి నామినేషన్‌ల పర్వం షురూ

- రెండవ రోజు మూడు నామినేషన్‌ల దాఖలు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్




దుబ్బాక టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): దుబ్బాక శాసనసభ స్థానానికి త్వరలో జరగబోయే ఎన్నికలకు గాను శుక్రవారం నుండే నామినేషన్‌ల ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైనప్పటికీ శుక్రవారం ఏ ఒక్క అభ్యర్థి కూడా దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయలేదు. కాగా రెండవ రోజైన శనివారంనాడు బీజేపి పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు తరుపున బీజేపి అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్.చారి మొదటి సెట్‌ను దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నేరుగా తానే తన మొదటి నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న గొంది భుజంగంలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్‌కు తమ నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ దుబ్బాక శాసనసభ స్థానానికి నామినేషన్ వేసే అభ్యర్థులు సమయానుకూలంగా, ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటిస్తూ నామినేషన్ దాఖలు చేయాలని ఆమె సూచించారు.

## రాష్ట్రంలో మరోసారి రానున్నది బిఆర్ఎస్ సర్కారే

- మానకొండూరు బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్



బెజ్జంకి, నవంబర్ 04, (మనం న్యూస్): సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారని, రాష్ట్రంలో మరోసారి రానున్నది బిఆర్ఎస్ సర్కారే అని మానకొండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్లేపల్లి, వపెరకబండ, బెజ్జంకి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపి నాయకులు సుమారు 150 మంది ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా ప్రజల్లో బిఆర్ఎస్ విపరీతంగా పాతుకుపోయిందని, ప్రజలు మరోసారి బిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారన్నారు. ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ నిలుస్తారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది బిఆర్ఎస్సే అన్నారు.

## పిఏసిఎస్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 04, (మనం న్యూస్): పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. శనివారం డైరీఫామ్ లబ్ధిదారులకు డిసిసిబి బ్రాంచ్ అధికారి మహేందర్‌రెడ్డితో కలిసి డైరీఫామ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ, పౌల్ట్రీలకు పిఏసిఎస్ ఆధ్వర్యంలో రుణాలు అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులైన చుక్క శామ్మవ్వ, నీల బాగయ్యలకు ఒక్కొక్కరికి రూ. 3.79 లక్షల చొప్పున చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ రాజు, కార్యదర్శి భగవాన్‌రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

# సెంటిమెంట్ సరే డేవలప్‌మెంట్ ఏదీ..?

- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- అసెంబ్లీలో హుస్నాబాద్ పేరును మారుమోగిస్తా
- మార్పు కోరే ప్రతి పౌరుడు కదలిరావాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్






హుస్నాబాద్, నవంబర్ 04, (మనం న్యూస్): సెంటిమెంట్‌కు హుస్నాబాద్ సరే మరీ డేవలప్‌మెంట్‌కు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ఎందుకంటూ కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రశ్నించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం ఆయన విజయభేరి యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే హామీలను, ఆరు గ్యారంటి కార్డు పథకాలను గడప గడపకు తిరుగుతూ ఆయన ప్రజలకు వివరించారు. ఆనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అన్నారు. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ఈ ప్రాంత రైతులకు సాగునీరు, త్రాగునీరు కోసం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి 70 శాతం పనులు పూర్తి చేసామని



ఆయన స్పష్టం చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డం వస్తాడో చూస్తా అంటూ ప్రగల్భాలు పలికి పది సంవత్సరాలు అవుతున్న ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వకపోతే ఇక్కడి శాసనసభ్యుడిని అసమర్థుడు అనకపోతే ఇంకేమి అంటారన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఆయన తెలిపారు. రైతు భరోసా, గృహజ్యోతి, యువవికాసం పథకాల గురించి ఆయన వివరించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎంపీగా నన్ను గెలిపిస్తే పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడనన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ పేరును అసెంబ్లీలో మారుమోగించేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మార్పును కోరే ప్రతి పౌరుడు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆలోచించే పౌరుడు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి కార్యదర్శి చిత్తారి రవి, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, పున్న లావణ్య, భూక్యా సరోజన, అక్కనపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, ప్రొ.వీరన్న నాయక్, అక్కు శ్రీనివాస్, పున్న సది, బూరుగు కిష్టస్వామి, బొంగోని శ్రీనివాస్, వెన్న రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భీక్య నాయక్, మహిళా నాయకురాలులు పచ్చిమట్ల రాధ, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసల వరద

- మానకొండూరులో బిఆర్ఎస్‌కు గడ్డు కాలమే
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి, నవంబర్ 04, (మనం న్యూస్): తొమ్మిదిన్నరేళ్లుగా బిఆర్ఎస్ అవినీతి, నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే అని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్, బొనగాం రమేష్‌తోపాటు బిఎస్‌పి నాయకులు తదితరుఉ గుండారం గ్రామం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుండారం, బెజ్జంకి, దాచారం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిఎస్‌పి, బీజేపి పార్టీల నుండి బిఎస్‌పి మండల జనరల్ సెక్రటరీ, వార్డు మెంబర్ లింగాల శ్రీనివాస్, నల్లూరి నరేష్, గుండారం గ్రామ మున్నూరు కాపు సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ సూరం తిరుపతి, పత్రి వెంకటేష్, బేడ బుడగ జంగం, జట్టు బాబు, వార్డు మెంబర్ బొనగం రమేష్, పొట్టపల్లి ప్రభాకర్, బక్కోళ్ల రాజలింగం, లింగాల సారయ్య, బోనగిరి నరసయ్య, లింగాల ప్రశాంత్, సోమని సుమంత్, జుట్టు మధు, శంకర్, భువనగిరి చిన్నదుర్గయ్య, కల్లూరి శ్రీను, మాతంగి ఎల్లయ్య, మంద సంతోష్‌లు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు నియోజవకర్గంలో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం ప్రారంభమైందని, కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు పెరుగుతున్నాయన్నారు. త్వరలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమని, మానకొండూరులో వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గడప గడపకు బీజేపి.. గుండెల నిండా రఘన్న

- కమలం గుర్తుకే ఓటంటున్న ప్రజలు
- పార్టీ ప్రచారంలో బీజేపి నాయకులు



దుబ్బాక టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): దుబ్బాక అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకే తమ ఓటు అని, ఆయన స్వల్ప కాలంలోనే చేసిన అభివృద్ధిని ఇలాగే కొనసాగించుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా చెప్తున్నారని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డిలు అన్నారు. శనివారం రోజున దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా, ఏ గడప తట్టినా బీజేపి పార్టీ అభ్యర్థి రఘునందన్‌రావుకే తమ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతామని, గుండెల నిండా రఘన్నే ఉన్నాడంటూ ప్రజలే స్వయంగా చెప్పడం సంతోషంగా ఉందన్నారు. తనకు అవకాశం ఇచ్చిన కేవలం రెండున్నరేళ్లలోనే దుబ్బాక ప్రజలు మరిచిపోలేని అభివృద్ధి చేసి చూపిన నాయకుడికి మరో ఐదేళ్ల పాటు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాడని తాము పూర్తిగా నమ్ముతున్నామని, ఈసారి బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలే స్వయంగా చెబుతున్నారన్నారు. ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన రెండున్నరేళ్ల పాటు నిలబడి వారి సంక్షేమానికి పాటుపడిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఎంతో ఆనందదాయకమన్నారు. కావున ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకే ఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్‌లు కూడా గల్లంతయ్యేలా చూడాలని వారు ప్రజలను కోరారు. అంతేకాకుండా ప్రతి ఓటరు తమ విలువైన ఓటును కమలం గుర్తుకే వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధికారి ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, నాయకులు సుంకు ప్రవీణ్, తొగుట రవిందర్, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, మల్లుగారి రమణారెడ్డి, తిరుమలరెడ్డి, బెజ్జంకి సప్తగిరి, బోయ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి పార్టీతోనే బిసిలకు న్యాయం

- దుబ్బాక బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా సల్కం మల్లేశం యాదవ్
- రేకులకుంట మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు



దుబ్బాక టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): బిసిలకు న్యాయం జరగాలంటే అది బహుజన సమాజ్‌వాది పార్టీతోనే సాధ్యమని, ఏ పార్టీలు కూడా బిసిల సంక్షేమం కోసం కృషి చేయలేదని బిసిలకు సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ బిఎస్‌పి అని బహుజన సమాజ్ వాది పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి సల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రేకులకుంట మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బిఎస్‌పి అధినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దుబ్బాక అభ్యర్థిగా బి ఫామ్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ పార్టీ నినాదమే బిసిల సంక్షేమం కోసమని, రాష్ట్రంలో 80 పైగా సీట్లను బిసిలకే కేటాయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే దుబ్బాక టికెట్‌ను తనకు కేటాయించారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో గతంలో రెడ్డిలు, రావులే అధికారం చేపట్టారని, బిసిలకు ఏ పార్టీ కూడా టికెట్ కేటాయించలేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా బిసి ఎస్సీ ఎస్టీ సోదరులు బిఎస్పీ అభ్యర్థినైన తనకే ఓటేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో రేపటి నుండి అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామన్నారు. బిఎస్‌పి పార్టీ అయిన ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్, ఉపాధ్యక్షుడు జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో బిఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



కొండపాక, నవంబర్ 04, (మనం న్యూస్): కుకునూరుపల్లి మండలం రామచంద్రాపురం గ్రామ బిఆర్ఎస్ బూత్ కమిటీని బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అధ్యక్షతన సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందూరి ఐలయ్య మాట్లాడుతూ మూడవసారి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను నిలుపుదామని, గజ్వేల్ నుండి కేసీఆర్‌కు భారీ మెజార్టీ అందిద్దామని పిలుపునిచ్చారు.

## గజ్వేల్ దశ దిశ మార్చిన కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



కొండపాక, నవంబర్ 04, (మనం న్యూస్) : గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరంగా ఉన్న గజ్వేల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధిపరిచి దశ దిశ మార్చిన కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, జగదేవ్‌పూర్ వైస్ ఎంపిపి భగవాన్ అన్నారు. కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ గ్రామంలో శనివారం కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని కోరారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేస్తే ఇబ్బందులకు గురవుతామని, నియోజకవర్గంలో జరగనిది ఏదీ లేదని తెలిపారు. మరింత అభివృద్ధి కోసం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, చిన్నకిష్టాపూర్ సర్పంచ్ కనకయ్య, పిఎన్ఆర్ సంస్థ ఛైర్మన్ పొల్కంపల్లి నరేందర్, జిల్లా బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య, సర్పంచ్‌లు మహిపాల్, కిరణ్, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కాపాడుకోవడానికే ప్రతిపక్షాల ఉరుకులాట

- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దు
- పలు గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



మిరుదొడ్డి, నవంబర్ 04, (మనం న్యూస్): బీజేపి, కాంగ్రెస్ నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారని మిరుదొడ్డి మండల టీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగరం, ఆరెపల్లి, ధర్మారం గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దుబ్బాక నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్ తరహాల్లో అభివృద్ధిపరుచుకోవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ఎంపిపి గజ్జల సాయిలు, పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, సర్పంచ్‌లు సత్యనారాయణ, పుష్ప బాగులు, ఎంపిటిసిలు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నంట బాపురెడ్డి, లింగం, ఐలయ్య, భూపతిగౌడ్, తీపిరెడ్డి దుర్గారెడ్డి, దుర్గారెడ్డితోపాటు గ్రామ తెరాసనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతులు జోడించి అడుగుతున్నాం గెలిపించండి

- మీ రుణం ఉంచుకోం అభివద్ధి చేసి రుణం తీర్చుకుంటాం
- అభివద్ధి చేయడమే పల్లా నైజం
- పల్లాకు పట్టం కడితే పల్లెలు, పట్టణాలు అభివద్ధి చెందుతాయి
- కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరువు వస్తుంది
- అస్వస్తతతో ప్రచారానికి పల్లా దూరం కుటుంబ సభ్యుల ప్రచారం
- గడపగడప తిరిగి ప్రచారం నిర్వహించిన తల్లి, కొడుకు
- భర్త కోసం ప్రచార రు చేతులు జోడించి ఓటు అడిగిన నీలిమ





జనగామ, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి : నియోజకవర్గ జనాబా జనగామను అభివద్ధి చేసుకోవడానికి రాజేశ్వర్ రెడ్డిని గెలిపించండి అభివద్ధి అంటే ఏంటో చూపించి జనగామ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాం క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పల్లాకు పట్టం కడితే పల్లెలు పట్టణాలు భాగుపడుతాయని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరువు వచ్చి అరిగోస పడాల్సిన పరిస్తితి ఏర్పడుతుందని పల్లా సతీమణి నీలిమ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమని నీలిమ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా జనగామలో పలు వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతులెత్తి నమస్కరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రాంత అభివద్ధి కోసం పల్లాను గెలుపించుకుంటే పలు పరిశ్రమల ఏర్పాటుతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం ముందడుగు వేసేవారిలో మొదటి వాడుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉంటాడని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వల్ప అస్వస్తతకు గురికావడంతో ప్రచారంలో భాగంగా పల్లా సతీమణి నీలిమ, కార్యకర్తలు, అభిమానులు పెద్దవిత్తున జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించడంతో ఓట్ల పండగ వాతావరణం తలపించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావ్ పంపిన రామ బాణాన్ని తిరిగి అసెంబ్లీకి పంపిస్తే జనగామ నియోజక వర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివద్ధి చెందడం కాయమని అన్నారు. ఒక పక్క రాజకీయ నాయకులు, మరో ప్రక్క పల్లా కుంటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించడంతో జనగామ ప్రాంతం గులాభిమయంగా మారినట్లు అనిపించింది. ఈ సందర్భంగా అనురాగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కన్నీరు పెట్టుకున్న తెలంగాణ ప్రాంత ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రతి వారు సంతోషంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ అంటేనే అభివద్ధి, అభివద్ధి అంటేనే కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న నాయిని రాజేందర్ రెడ్డి



వరంగల్, నవంబర్ 4, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి శ్రీ భద్రకాళి అమ్మ వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మ వారి పాదల వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మకొండ ఆర్డిఒ ఆఫీస్ లో నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



చిల్పూర్, నవంబర్ 4, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోత్సవాలతో కన్నుల పండుగగా జరిగింది. పరిసర గ్రామాల నుండి అనేక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అంతేగాక హనుమకొండ, జనగామ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు హన్మకొండ కు చెందిన బొద్దిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మౌనిక ప్రకాష్ రెడ్డి, రమాదేవిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్న, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది విశాల్, వీరన్న, కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో కొనసాగుతున్న బిజెపి ప్రచారం



వర్ధన్నపేట, నవంబర్ 4, మనం న్యూస్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 3 వ వార్డు లో పర్యటించి ఓటర్లను కల్సి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఓటర్ల కు వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి శ్రీధర్ ఓటర్ల ను వేడుకున్నారు.

# నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మీ దీవెనలు ఇవ్వండి

- పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివద్ధి చేసి చూపిస్తా
- బిజెపి కార్యకర్తలు విస్తత స్థాయి సమావేశంలో డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు



పరకాల, నవంబర్ 4, మనం న్యూస్: జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ దీవెనలు ఇవ్వండి పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివద్ధి చేసి చూపిస్తానని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. పరకాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు పరకాల పట్టణంలో శనివారం బిజెపి కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం బీజేపీ నియోజకవర్గకో కన్వీనర్ రతన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గొర్ల కాపర్ల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్, పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్‌రావు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో తనకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివద్ధి అంటే ఏంటో చూపెడతానని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని మన బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో జెండా ఎగురవేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మీ అందరి కషి ఉంటే భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు తుపాకీ రాముడు కథలు చెప్పిన సీఎం కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. ఈ పదేళ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ ఐదు లక్షల కోట్లు అప్పుల పాలు చేశారన్నారు. పరకాల ఎమ్మెల్యే దోచుకుని దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సంపాదించినది సరిపోలేదని ఇంకా మన ప్రాంతంలో ఏమైనా మిగిలి ఉంటే దోచుకునేందుకు మూడోసారి పోటీ చేస్తున్నడని అన్నారు. ప్రజలందరూ బాయ్ బాయ్ ధర్మారెడ్డి అని విడుకోలు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గురించి మాట్లాడుతూ ఇంతకు మునుపు మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సరిపోలేదని మరో మారు ప్రయత్నం చేస్తున్నాడని, నాకు మాత్రం ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి మీకు సేవ చేసుకుంటానని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక కాళీ ప్రసాద్ అనుకొని 25 రోజులు కష్టపడితే బీజేపీ జెండా లక్ష మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి.. నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ, నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, అసెంబ్లీ కన్వీనర ముల్క ప్రసాద్, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, సీనియర్ నాయకులు, పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపీటీసీ శ్రీమతి భయ్యా రమారాజు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం, నడికుడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి ,%జూ% పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష, పట్టణ ఉపాధ్యక్షులు నాగేల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, మారేడు కొండ భాస్కరాచారి, మామిండ్ల సారంగపాణి, దారుణ నారాయణదాసు బలబద్ర రాజు, చెరుపల్లి సునీల్ ఒంటేరు వీరేష్, బొచ్చు దయాకర్, బొచ్చు సుమన్, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తండాల తండ్లాటను ఎడబాపింది కేసీఆరే

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గ్రామాలకు దీటుగా అభివద్ధి
- బిఆర్ఎస్ తోనే తండాలకు మంచి భవిష్యత్తు
- డోలు కొట్టి దరువేసి ముసలవ్వలతో ముచ్చట్లు
- పాలకుర్తి నియోజకవర్గంలోని తండాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధూమ్ దాం ప్రచారం

పెద్దవంగర (పాలకుర్తి నియోజకవర్గం), నవంబర్ 4, మనం న్యూస్: తండాల తండ్లాటను ఎడబాపింది కెసిఆరే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గ్రామాలకు దీటుగా అభివద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ తోనే తండాలకు మంచి భవిష్యత్తు ఉంటుంది మీరు అండగా నిలవండి. మీకు అండగా నేను ఉంటాను అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో విస్తతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, పెద్ద వంగర మండలంలో కాన్వాయ్ గూడెం - కొత్త తండా, రాజ్ మాన్ సింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మేఘ్యా తండా, అమర్ సింగ్ తండా, శంకర్ తండా, రంగి తండా, చిట్యాల పరిధిలోని శాంక్రు తండాలలో తండా బాట చేపట్టారు. అలాగే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను స్వయంగా కలిశారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకుంటూ ఓటు వేయమని అభ్యర్తిస్తూ మంత్రి ఆయా తండాల్లో పర్యటించారు. డోలు కొట్టి దరువేశారు ముసలవ్వలతో, ముసలయ్యలతో ముచ్చట్లు పెట్టారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు ప్రత్యేకించి మహిళలు సంప్ర దాయ పద్ధతుల్లో డప్పు చప్పు ళ్ళు, నత్యాలతో బతుకమ్మల తో ఎదురేగి కుంకుమ తిలకం దిద్ది, ఎడ్ల బండి పై ఊరేగిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వే రుగా జరిగిన సభలలో మంత్రి మాట్లా డారు. ఒక్కో తండాను రూ. 100 కోట్లకు తగ్గకుండా అనేక అభివద్ధి పనులతో, సంక్షేమ కార్యక్ర మాల తోగతంలో కనీ వినీ ఎరగని రీతిలో తండాలను సైతం గ్రామాల కు ధీటుగా అభివద్ధి పరచిన ఘనత, చరి త సీఎం కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. గతాన్ని గుర్తుకు తెచ్చుకోండి, ప్రస్తుతాన్ని గమనించండి. విశ్లేషణ చేసుకోండి. ఓటు హక్కును బాగా ఆలో చించి విని యో గించుకొండి. అభివద్ధికి అండదండగా ఉండండి. అన్నారు. డప్పు కొ ట్టి, దరువేసి సాంలా తండాలో గిరిజనుల కోరిక మేరకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి డప్పు కొట్టి, దరువేసి తండా లో ప్రజల్లో ఉత్సాహం నిం పారు. ముసలవ్వలతో ముచ్చట్లు కాన్వాయ్ గూడెంలో ముసలవ్వ తో బాగు న్నావా అవ్వా కొడుకు, బిడ్డలు ఎంత మంది వాళ్ళు మంచిగా చూ సు కుంటున్నారా అని బాగోగులు తెలుసుకొని పించన్ వస్తుందా అని అడి గిమీ పెద్ద కొడుకు కెసిఆర్‌కు అండగా నిలవాలి అంటూ తనకు ఓటు వే యమని అభ్యర్థించారు.



ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా తండాల సర్పంచులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాక్

- చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి
- బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు మాజీ ఎంపీటీసీలు చేరిక
- బిజెపిలో చేరిన ముదిరాజులు, యూత్ నాయకులు



పరకాల, నవంబర్ 4, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గంలో చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి పార్టీ ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి భారీగా బిజెపిలో చేర్చుకుంటున్న బిజెపి నాయకులు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చాకచక్యంగా వ్యవహరిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ దళిత వర్గాలను బిజెపిలో భారీగా చేర్చుకున్నారు. పరకాలలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యమత్యం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను నిర్వీర్యం చేస్తూ ప్రజలలో ఒక చైతన్యం నింపి బిజెపి పార్టీ ప్రతిష్టకు కషి చేస్తున్నారు. శనివారం పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు మాజీ ఎంపీటీసీ లు నార్లపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్, ధనుంజయ, పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధూమల కిషోర్, అదేవిధంగా పెద్ద రాజుపేటకు చెందిన ముదిరాజులకు, యూత్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకుడు, గొర్ల కాపరుల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్ పార్టీలో చేరిన గువ్వ శరత్, గువ్వ గణేష్, యాట శ్రీకాంత్, గువ్వ తిరుపతి, వీర్ల రాజు, పల్లె రాజేష్, పాలకుర్తి అఖిల్, బొచ్చు శ్రీకాంత్, గువ్వ అనిల్, గువ్వ రాజేష్, గువ్వ దీక్షిత్, దామ అనిల్‌లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పి జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, సంగ పురుషోత్తం, మార్క సునీల్, పాలకుర్తి తిరుపతి, దుబాసి వెంకటస్వామి, మంద రామేశ్వర్, సమ్మయ్య, బూత్ అధ్యక్షులు లక్క సతీష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంలను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థులు ధర్నా



నర్మె, నవంబర్ 4, మనం న్యూస్ : మాటిమాటికి తమను దూషిస్తున్న హెచ్‌ఎం ఇరుపసారయ్య దొర పిఈటి శ్రీనివాసలను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు నర్మెట్ట చౌరస్తాకు చేరుకొని గంటకు పైగా రాస్తారోకో అనంతరం పాఠశాలలో నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న డిటిడివో ప్రేమకథ, ఏసీఎమ్‌ఓ శ్రీరాములు, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఎస్ఐలు కన్నబోయిన శ్రీకాంత్‌లు పాఠశాలకు చేరుకొని విద్యార్థినుల నుండి విషయాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం ను సస్పెండ్ చేసే వరకు తాము నిరసన ఆపబోమని బోజనాలు సైతం చేయమని తెలపడంతో విద్యార్థుల నుండి లిఖిత పూర్వక ఫిర్యాదును అందుకున్న డిటిడిఓ హెచ్‌ఎం ఇరుఎసారయ్యలను సెలవుపై వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు విద్యార్థులకు న్యాయం చేయాలంటూ పాఠశాల ముందు నిరసన నినాదాలు తెలిపారు. విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిటిడిఓ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో తరిగొప్పుల ఎస్సై దూధిమెట్ల నరేష్, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో గులాబీ మయమైన గ్రామాలు



నల్లబెల్లి, నవంబర్ 04, మనం న్యూస్ : నల్లబెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు చెక్కలపల్లి, భూల్యా తండా, ఎర్ర చెరువు తండా, వేద నగర్, శంశాబాద్, పాత గోవిందాపూర్, కొత్త గోవిందాపూర్, లైన్ తండా, కొండాపూర్, ఆసరవెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగంలో భాగంగా గిరిజనుల పోడు భూములకు పట్టాలిచ్చిన ప్రభుత్వాన్ని ఆదరించాలని, అసెంబ్లీ వేదికగా నర్సంపేట ఖ్యాతిని వినిపించిన నాకు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా కోరారు. మళ్లీ కారు గుర్తుకు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దాం అన్నారు. అప్పటికి ఇప్పటికి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత అభివద్ధి జరిగిందో ప్రజలు గమనించి మరోసారి ఆశీర్వదించి ఈ ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.

## కాంగ్రెస్ మాయ మాటలను నమ్మితే మోసపోయినట్టే

- గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు
- ఇంటింటి ప్రచారానికి జన నీరాజనం
- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



మొగుళ్లపల్లి, నవంబర్ 4, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మితే మోసపోతారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం ఆమె మొగుళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని మమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివద్ధి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణారెడ్డినే ఎమ్మెల్యేగా గెలవబోతున్నారన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మొగుల పల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఎక్కడికి వెళ్లిన జన నీరాజనం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఆర్ కార్యకర్తలంతా గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కొరకు ఉత్సాహంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, జడ్పిటిసి జోరుక సదయ్య, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ ముడుపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డికి ఖచ్చితంగా మద్దతిస్తాం..!

- రోహిత్ రెడ్డితో మార్పు వస్తుందని దీమా
- బీసీ ఆర్. కృష్ణయ్య కుమారుడు డా. అరుణ్ కుమార్



తాండూరు, నవంబర్ 04, (మనం న్యూస్): తాండూరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఖచ్చితంగా మద్దతు ఇస్తామని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కుమారుడు, బీసీ నాయకులు డా. అరుణ్ కుమార్ అన్నారు శనివారం తాండూరుకు వచ్చిన ఆయన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో మీడియాతో సమావేశం అయ్యారు. ఎన్నికల్లో పైలెట్ రోహిత్ రెడ్డికి మద్దతు విషయంలో పూర్తి స్పష్టతతో ఉన్నామన్నారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రూ. 2 కోట్లతో 2 ఎకరాలలో సమీకృత బీసీ భవన నిర్మాణానికి కృషి చేయడం గొప్ప విషయమన్నారు.అదేవిధంగా పదవుల్లో, అభివృద్ధిలో ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. బీసీ చట్టసభల్లో రిజర్వేషన్ మద్దతుపై అడడగా వెంటనే మద్దతిస్తామని ప్రకటించారని అన్నారు. అన్నీ బీసీ కులాలు చట్టసభల్లోకి రావాలనే అభిప్రాయం వ్యక్తం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్. కృష్ణయ్య ఏపీ సీఎంకు మద్దతు ఇస్తే బీసీల రిజర్వేషన్ పై బిల్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు పైలెట్ రోహిత్ రెడ్డి కూడా మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. బీసీల అభ్యున్నతిపై పైలెట్ రోహిత్ రెడ్డి అందిస్తున్న తోడ్పాటు పట్ల ఆయన రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. పైలెట్ రోహిత్ రెడ్డి వల్ల బీసీ సామాజిక విప్లవంలో జిల్లాలో, రాష్ట్రంలో మార్పు వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మండల అధ్యక్షులు నరేందర్, మహిళ అధ్యక్షురాలు నాయికోడి జ్యోతి, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్‌కు డాక్టర్లు అందరు సహకరించాలి

- వైద్యులందరు సహకరించాలని ఎమ్మెల్యే తల్లి, సతీమణి



తాండూరు, నవంబర్ 04, (మనం న్యూస్): వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తల్లి జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, సతీమణి ఆర్తి రెడ్డిలు కోరారు. శుక్రవారం రాత్రి తాండూరులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ)కు చెందిన వైద్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరులో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మాతా శిశు ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆసుపత్రి వైద్య సేవలను కార్పోరేట్‌కు ధీటుగా అందేలా చేశారని అన్నారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి కూడా చొరవ చూపారని అన్నారు.తాండూరును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి వైద్యులందరు సహకరించాలని కోరారు. ఇందుకు వైద్యులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డా. జయప్రసాద్, డా. రమణబాబు, డా. జగదీశ్వర్ రెడ్డి. డా. మల్లికార్జున్, డా. శ్రీకాంత్ డాక్టర్లు అందరూ సహకరించాలని కోరారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పరిగి, నవంబర్ 04, (మనం న్యూస్): పూడూరు మండల్ కొత్తపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి పరశురాం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి జైపాల్ రెడ్డి మల్లేష్ హైమద్ ఫారుక్ ఆసిఫ్ బబ్లు రవి తదితరులు 50 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి కండువాలు కప్పి సాధనంగా ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు

## పైలెట్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు



యాలాల్, నవంబర్ 04, (మనం న్యూస్) : తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తిరిగి తాండూరు పెట్టకు ఘన విజయం సాధించడంతో పాటు మంత్రి పదవిలో మెరవనున్నారని యువజన అధ్యక్షులు కొమరంపు ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారంయాలాల మండలం దేవనూరు గ్రామం నుండి తాండూర్ బీఆర్ఎస్ యువ ప్రభంజనం సమావేశానికి యువకులతో కలిసి పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. రోహిత్ అన్న వెంట యువత అనే నినాదంతో గ్రామంలోని యువకులందరూ బైక్ ర్యాలీ తీస్తూ పెద్ద ఎత్తున తాండూర్ తరలి సభను విజయవంతం చేయడం జరిగింది.

## బీఆర్ఎస్ యువ ప్రభంజనం సక్సెస్

- వేలాదిగా తరలివచ్చిన యువకులు
- బీఆర్ఎస్ యువనాయకులతో గులాబీమయమైన తాండూరు పట్టణం
- రోహిత్ రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్న యువత
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రసంగంలో యువకుల కేరింతలు
- ఎమ్మెల్యే రోహిత్ లో మా నాన్న కనిపిస్తున్నాడని
- అపరచాణక్యుడు రోహిత్ కు బీసీ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్న
- బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కుమారుడు డా.అరుణ్
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో మరోసారి గెలవబోతునాడన్న
- రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి





తాండూరు, నవంబర్ 04, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరులో మళ్లీ బీఆర్ఎస్ రావాలని రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. తాండూరులో బీఆర్ఎస్ గెలుపులో యువత కీలకం కావాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం తాండూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యువ ప్రభంజనం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని తాండూరులో యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుంచి విలియం మూన్ మైదానం వరకు ర్యాలీ చేపట్టారు. మైదానంలో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని చేపట్టిందన్నారు. పేదలను ఆదుకుని ప్రజలకు సుపరిపాలన అందించిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం కోసం అందరు సహకరించాలన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి యువతే బలం అని అన్నారు. యువకుల నాకు బలం బలగం అన్నారు. యువకులు రాజకీయాల్లోకి రావాలని అన్నారు. తాండూరులో రెండోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడంతో యువత కీలకం కావాలన్నారు. తాండూరులో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని, బైటోళ్లు బైటోళ్లే అవుతారని అన్నారు. అదేవిధంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కుమారుడు ఆర్. ఆరుణ్ కుమార్ మాట్లాడుతూ బీసీల పట్ల ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలో తన తండ్రికి ఉన్న భావాలు ఉన్నాయన్నారు. అన్నివర్గాల ప్రజల మద్దతు రోహిత్ రెడ్డికి ఉండాలని, అతన్ని భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలన్నారు. మరోవైపు మంత్రి మహేందర్:' రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రసంగించే సమయంలో యువత కేరింతలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, నేతలు, యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెసిఆర్‌ను గద్దె దించడమే మా లక్ష్యం

- ఇంటింటికి కాంగ్రెస్ పథకాలపై అవగాహన
- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



కోటపల్లి, నవంబర్ 04, (మనం న్యూస్): కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే తమ లక్ష్యమని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఇంటింటికి 6 గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి, ఎన్నారం, ఎన్కేపల్లి, బార్వద్, బార్వాద్ తాండ, మదుగుల్ తాండ, గ్రామాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు పరిచిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి రైతులను అభివృద్ధి పరిచేటటువంటి విధానాలు కలిగినటువంటి పార్టీ, పేద ప్రజలకు ఆర్థిక సంక్షేమ పథకాలు అందించి ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదలకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ, రైతు సబ్సిడీ, వంటి పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు మూడు ఎకరాల భూమి ఇస్తే నేడు కేసీఆర్ పాలన ఎన్నికలలో అమాయక ప్రజలను దొంగ హామీలతో మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి మూడు ఎకరాల భూమిని నేడు మంత్రులు అమాయకులపై దౌర్జన్యం చేసి గుంజుకున్న దాఖలాలు, కళ్ళతో చూస్తున్నామన్నారు. ఎన్నికల్లో పేదలకు మూడు ఎకరాలు భూమి ఇస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇచ్చిన మూడు ఎకరాలను గుంజుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన 6 గ్యారంటీ పథకాల మేనిఫెస్టోను చూసి కాపీ కొట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరస్తానని నేడు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న మేనిఫెస్టోలో విద్య నిరుద్యోగం వంటి అంశాలు లేవని రైతు రుణమాఫీ అసలే లేదని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పాలించిన టిఆర్ఎస్ పార్టీ సిలిండర్ ధర 1200 తగ్గించని ప్రభుత్వం నేడు 400 తగ్గిస్తానని పేదలను మభ్యపెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆడుతున్న దొంగనాటకానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈసారి కెసిఆర్ ఆడుతున్న దొంగ నాటకాలకు ప్రజలు మభ్యపడి ఓటు వేస్తే కనీసం మిగిలిన ఆస్తులను పూర్తిగా నిలబడి అమ్మేస్తాడని అన్నారు. ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ప్రభుత్వం దిగిపోయే ముందు రైతులకు రైతుబంధు, ఆసరా పింఛన్లు పెంచడం, వంటి అంశాలను పొందుపరిచారని ఇది ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు ప్రజలు స్వచ్ఛమైన పాలన అందించే కాంగ్రెస్ కావాలా ప్రజలను దొంగ దెబ్బ తీసే టీఆర్ఎస్ పార్టీ కావాలా అనేది ప్రజలే తీర్పు ఇవ్వాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని తొమ్మిదేళ్లుగా మాయమాటలు చెప్పి వారి జీవితాలను బుగ్గిపాలు చేయడం మనందరం చూసామని నిరుద్యోగ యువత నేడు కళ్ళు తెరిచి మీ ఆయుధం వంటి ఓటుతో కేసీఆర్కు గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చేటువంటి హామీని ఎప్పుడూ కూడా మరువదని ప్రజల పక్షాన ఉండే కాంగ్రెస్ను గెలిపిస్తే రైతులకు ఇచ్చిన రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల ఫైల్ పై గెలవగానే సంతకం చేయడం జరుగుతుందని అన్నారు. గత తొమ్మిదేళ్ల క్రితం ఎన్నికలలో ఇచ్చిన రుణమాఫీ మాటకు కట్టుబడి ఉండకుండా కొంతమందికి రుణమాఫీ ఇచ్చి మరి కొంతమందిని నిరాషాపరిచారని, దళితులకు దళిత బంధు ఇస్తానని కొంతమందికి దళిత బంధు ఇచ్చి మరి కొంతమందిని నిరుస్సహాపరిచి వారిలో కొట్లాటలకు దారి తీసిన దాఖలాలు ప్రతి గ్రామంలో ఉందన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు తమకు ఉన్న ఓటుతో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పెద్ద ఎత్తున గెలిపించేందుకు నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాబ్ అన్సారీ, వాహీద్, బార్వద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన ప్రతి కార్యకర్త సైనికుడిలా నడుం బిగిద్దాం

- ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన భూములు మిగులుతాయి
- కెసిఆర్‌కు అవకాశం ఇస్తే ఉన్న భూములను మింగేస్తాడు
- స్వచ్ఛమైన పాలన కావాలంటే కాంగ్రెస్ను గెలిపిద్దాం
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి



కోటపల్లి, నవంబర్ 04, (మనం న్యూస్): ఎన్నికలు వస్తే ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నిరంకుశ పాలనకు బుద్ధి చెప్పేందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ అభిమానులు అందరూ కలిసికట్టుగా సైనికుడిలా పోరాడి స్వచ్ఛమైన కాంగ్రెస్ పాలనను తీసుకురావాలని తాండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఓగులాపూర్, ఇందోల్, అన్నసాగర్, బుగ్గపూర్, లింగంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అమరుపలుస్తున్న 6 గ్యారంటీ పథకాలగురించి వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి పందికొక్కుల్లా వచ్చి బుట్ట చోర్ మాటలు చెప్పుతూ అమాయక ప్రజలను మోసం చేసే అలవాటు కేసీఆర్‌కు నిండా ఉందని, దానికి నిదర్శనమే గత తొమ్మిది సంవత్సరాలనుండి ఆయన పాలనలో ఎంత నరకం అనుభవించామో ప్రజలకు అర్థమయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు మూడు ఎకరాల భూమి ఇస్తే బిఆర్ఎస్ పార్టీ గుంజుకుంటుందన్నారు. ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని మోసం చేసిన మాట నిజం కాదా అని ఆయన ప్రజలను అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇంటికో ఉద్యోగం అనే మాట ఇప్పటివరకు నెరవేరలేదని, నేడు ఉన్నత చదువులు చదివిన యువకులు రోడ్డుపై తిరుగుతూ కనిపిస్తున్నారు. నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, రుణమాఫీ చేయలే, చెప్పిన హామీలను మరిచిన మహానుభావుడు, మహా నటుడు కెసిఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వసేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా 500కు గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఐదు లక్షల ఇంటి నిర్మాణం, ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అంతమందికి పింఛన్, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు మిగిలిన యువతకు నాలుగు వేల నిరుద్యోగ భృతిని అందించడం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చే స్వచ్ఛమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రతి వ్యక్తి సైనికుడిలా పోరాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు కల్వ సుజాత, పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్ జాదవ్, మాజీ జెడ్పిటిసి అంజయ్య, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గంధ జ్ఞానేశ్వర్, రుద్రారం మహిపాల్ రెడ్డి సీనియర్ నాయకులు సంగయ్య, సిరాజోద్దీన్, జబ్బార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

బషీరాబాద్, నవంబర్ 04, (మనం న్యూస్): బషీరాబాద్ మండలం వాల్యానాయక్ తాండకు చెందిన పలువురు యువకులు శనివారం రోజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి మరియు జెడ్పీటీసీ ప్రమోదిని సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంలో విటల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో యువత చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరుతున్న వారికి తప్పకుండా గుర్తింపు ఇస్తామని విఠల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రమేష్ మహారాజ్, మాజీ ఎమ్మెల్యే

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి



బషీరాబాద్, నవంబర్ 04, (మనం న్యూస్) : బషీరాబాద్ మండలం కేంద్రంలో శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ స్కీములను ప్రభుత్వ ఏర్పడిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా నిరుద్యోగులకు, ఉద్యోగులు లేక, డీఎస్సి వేయకపోవడం, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వక పోవడం, కెసిఆర్ ప్రభుత్వం ఎంతో మోసం చేయడం జరిగిందని, కేజీ టు పీజీ విద్య, డబుల్ బెడ్ రూమ్, ఇస్తానని మాటిచ్చి మాట తప్పారు, పైలట్ రోహిత్ రెడ్డి తాండూర్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు సీసీఐ విశాఖ ఫ్యాక్టరీలో సిమెంట్ ఫ్యాక్టరీలలో లోకల్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు ఒక ఉద్యోగం అన్న ఇప్పించారా, కెసిఆర్ ముఖ్యమంత్రి మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానన్నాడు కానీ వారి కుటుంబాలకి ఉద్యోగాలు ఇచ్చారు అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బి. మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కల్వ సుజాత డాక్టర్ సంపత్ కుమార్, వెంకటేష్ మహారాజ్. రాకేష్ మహారాజ్ ఉతంచంద్, సత్యానారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాధవరెడ్డి, కలల్ నరసింహులు గౌడ్, లక్ష్మణరావు, రాజ వర్ధన్ రెడ్డి, సర్పంచులు, చందర్, విష్ణువర్ధన్ రెడ్డి, సూర్య నాయక్, ప్రియాంక, శాంతి బాయ్, రాము నాయక్, నరేష్ చెవన్, పవన్ టాకుర్, దేవి సింగ్, నారాయణ వెంకటరెడ్డి, రాములు, సత్యానందం శ్రీనివాస్ రెడ్డి, సిద్ధు, రాజన్న, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీపీ వాణిశ్రీ



పెద్దేముల్, నవంబర్ 04, (మనం న్యూస్): పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ వాణిశ్రీ అలాగే వారి అనుచరులతో పాటు మంబాపూర్ మరియు ఖానాపూర్ గ్రామాలలో నూడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంబాపూర్ సాయిని నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు జరి గాయి శనివారం మంబాపూర్ గ్రామంలో సుమారు రెండు వందల మంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల మహాలక్ష్మి పథకం తో మహిళాభ్యున్నతి, రైతు భరోసా రైతన్నను రాజును చేసేందుకు గృహజ్యోతితో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వెలుగు ఇందిరమ్మ సొంతయింటి కల, యువ వికాసంతో యువతలో ఆత్మవిశ్వాసం, చేయూతతో వృద్ధుల శ్వాసల్లో ఆసరాలతో పేదవాడికి ఈ ఆరు పథకాలు ఆరోప్రాణంగా నిలవనున్నంయానారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మల్లుతున్న తరుణంలో అధికార పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామనరు అధికార పార్టీ నాయకులను బిత్తర పోయేలా చేస్తున్నాయి. అందుకే ఇలాంటి అవినీతి అరాచక పాలన పాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి రానున్న ఎన్నికల్లో తాండూర్ నుండి మనోహర్ రెడ్డి గని అత్యధిక మెజారిటీతో గెలిపించుకూటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్. మాజీ డిసిసిబి చైర్మన్ తట్టేపల్లి సొసైటీచైర్మన్ లక్ష్మారెడ్డి. వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు. శోభారాణి. ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి. టిపిసి మైనార్టీ కన్వీనర్ ఎండి రియాజ్. పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మంబాపూర్ కృష్ణారెడ్డి. రుద్రారం మహిపాల్ రెడ్డి. కొమ్ము గోపాల్ రెడ్డి. నర్సాపూర్ ఉప్పరి మల్లేశం. మంబాపూర్ మైపుజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారులు లేక ఇబ్బందులు పడ్డ ప్రజలు



సూర్యాపేట టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): గత పాలకుల హయంలో సూర్యాపేటలో అంతర్గత రోడ్లులేక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. శనివారం పట్టణంలోని పిల్లలమర్రిలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను నేరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ అని, మంత్రి జగదీష్‌రె డ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణాన్ని దేశంలోనే నెంబర్‌వన్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మంత్రి నడుం బిగించారని తెలిపారు.

### అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా చేరికలుః మంత్రి

రాష్ట్రంలో, జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో జరుగుతున్న అభివృద్ధికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్, బాషానాయక్ తండాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షే మ కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పురాణపు యాదగిరి, అంజయ్య, ప్రసాద్, రామకృష్ణ, చిన్న రాములు, గురుస్వామి, సాయికుమార్, జానయ్య, జనార్ధన్, ఉన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యతను ఇస్తున్న పార్టీ బిజెపి



సూర్యపేట టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యతనిస్తున్న పార్టీ బిజెపి అని, రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామ చేసిన పలువురు కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నికల నాటికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఖాళీ అవుతాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని దాసాయిగుడెం, శాంతి నగర్‌లకు చెందిన పలువురు కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామ చేసి బిజెపి కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బస్క శ్రీనివాస్, వెంకన్న, కృష్ణ, లింగయ్య, లక్ష్మయ్యగౌడ్, మధుగౌడ్, ఉపేందర్, శేఖర్, పెద ఉపేందర్, చంద్రమౌళి, చాంద్‌పాషా, జానీ, విజయ్, శ్రీను తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల హెల్త్ కార్డుతో మోకాలు శస్త్ర చికిత్స



సూర్యాపేట టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): ప్రభుత్వం జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డుతో పలువురికి మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని హెల్తీలీపై ఆసుపత్రి వ్యవస్థపాక ఛైర్మన్ మతకాల చలపతి రావు శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా నూతన్‌కల్ మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల నారాయణ కూమారుడు సాయికి జర్నలిస్టు హెల్త్ కార్డు ద్వారా శస్త్ర చికిత్స చేశామని, సూర్యాపేట కుడకుడ నివాసి విజయ్ బైక్ ప్రమాదంలో ఎడమ మోకాలులో లిగమెంట్ కండర నరం తెగిపోవడంతో ఆర్తోస్కోపీ ద్వారా కీ హోల్ సర్జరీ చేసి వేరే కండరాన్ని వినియోగించి శస్త్ర చికిత్స, చివ్వెంల మండలం రాజానాయక్‌తండాకు చెందిన భూక్య సరోజ కుడి మోకాలు పూర్తిగా అరిగిపోవడంతో ఓ ప్రయివేటు హెల్త్ ఇన్సురెన్స్‌తో శస్త్ర చికిత్సతో విజయవంతంగా మోకాలి ఆపరేషన్‌ను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కోదాడలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నడిగుడెం, నవంబర్ 04, (మనం న్యూస్): కొదాడలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ గుండు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్ తిరుపతమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్రంలో అమలు చేసే ఆరు గ్యారెంటీలపై గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం కేసిఆర్ హామీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రచారానికి ముందు స్థానిక రామాలయం, చర్చి, ముత్యాలమ్మగుడి, మసీద్, ఆంజనేయ దేవాలయాలలో కొదాడులో ఉత్తమ్ పద్మవతి, హుజుర్‌నగర్‌లో ఉత్తమ్‌కూమార్‌రెడ్డిలు గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మీమల్లేష్‌యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, నాగరాజు, వెంకన్న, ఆంజనేయులు, రాంరెడ్డి, శేఖర్ రెడ్డి, లింగరాజు, రామారావు, విజయ, రాము, శివకృష్ణ, రాజు, లింగయ్య, పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, రియాజ్, పాపయ్య, మురళి, నరేష్, గవాస్కర్, సామేల్ తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డి విజయం సాధించాలని మెట్ల మొక్కు తీర్చుకున్న వెంకన్న



పెన్‌పహాడ్, నవంబర్ 04, (మనం న్యూస్): మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన వరికుప్పల వెంకన్న శనివారం తిరుపతి దేవాలయంలో ఉన్న మెట్ల మార్గం ద్వారా మోకాలిపై నడిచి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మూడవసారి గెలవాలని తన అభిమానాన్నిచాటాడు. ఈ సందర్భంగా మాట్లాడు తూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత గుంటకండ్ల జగదీష్‌రెడ్డిదేనని కొనియాడారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా కొండ హరీష్ నియామకం



హుజూర్‌నగర్, నవంబర్ 04, (మనం న్యూస్): హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొండ హరీష్‌ను సూర్యపేట జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ హరీష్ మాట్లాడుతూ హైదారాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో బీజేపీ పార్టీలో గత 10సంవత్సరాలుగా సమన్వయ కార్యకర్తగా పనిచేశానన్నారు. బీజేపీకి నేను చేసిన సేవలను గుర్తించి సూర్యపేట జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతులు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి, ఈవి రమేష్, విజయ్, భాస్కర్‌రెడ్డి, స్వామి, గుండెబోయిన వీరబాబు, పత్తిపాటి విజయ్, అంబళ్ళ నరేష్, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలి



హుజూర్‌నగర్, నవంబర్ 04, (మనం న్యూస్)ః నాగార్జున సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీటిని విడుదల చేసి పొట్టదశలో ఉన్న వరి పంటలను కాపాడాలని కోరుతూ శనివారం అఖిలపక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో ఎన్‌ఎస్పీ ఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు సాగుచేస్తున్న వరి పంట పొలాలు పొట్టదశలో ఉన్నాయని వెంటనే సాగు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని లేనియడల రైతులు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతుసంఘాల నాయకులు మేకల నాగేశ్వర్‌రావు, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాల శ్రీనివాస్, కాకి అజయ్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, భిక్షంనాయక్, నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం నా లక్ష్యం





గరిడేపల్లి/నేరేడుచర్ల, నవంబర్4, (మనం న్యూస్): అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యమని హుజూర్‌నగర్‌లో మళ్ళీ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జాన్‌పహడ్ రోడ్డులో ఇంటింటి చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుంచుకుని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణతం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చందమళ్ళ జయబాబు, గ్రంధాలయ చైర్మన్ మార్కండేయ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, ఎంపీపీ లక్కమళ్ళ జ్యోతి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గరిడేపల్లి మండలంలో. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్ల జీవధ్వజ శిఖర ప్రతిష్టాత్మక మహోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిరజిత దంపతులు, సర్పంచ్ కీత జ్యోతిరామారావు, ముఖ్యనాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుకాణాలపై దాడులు

- 7కేసులు నమోదు, 2బైక్‌లు స్వాధీనం



హుజూర్‌నగర్, నవంబర్ 04, (మనం న్యూస్): నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో60బీర్లు, 147లీక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 7గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, 2బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన కాసాని ఆరవింద్ మోటర్ సైకిళ్‌పై తరలిస్తున్న 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా ఏపీకి చెందిన గుగులోత్ చిన్న మేళ్ళచెర్వు నుండి ఆంధ్రాకు లిక్కర్ తరలిస్తుండగా అతని వద్ద నుండి 120లిక్కర్ బాటిల్స్, శూన్యపహడ్ తండాకు చెందిన సబావత్ శ్రీను, ధరావత్ సోనియా, హుజూర్‌నగర్‌కు చెందిన అచ్చిబాబు నుండి 60బీర్లు, 27లిక్కర్ బాటిల్స్, కొత్తతండాలో 800లీటర్ల బెల్లంవాష్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్ రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, నాగయ్య, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణిలు ఉన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

- ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ అంజనేయులు



చింతలపాలెం, నవంబర్ 04, (మనంన్యూస్): మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ అంజనేయులు పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ మాదిగలకు ఇచ్చిన హమీని నెరవేర్చకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. విశ్వరూప మహాసభకు అధికసంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, బాలచంద్ర, పెద్దపంగు శ్రీను, నాగేశ్వర్‌రావు, ఒగ్గు విశాఖ, వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి



గరిడేపల్లి, నవంబర్ 04, (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ముఖ్యనాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 10ఏళ్ళ బీఆర్ఎస్ పార్టీ, అంతకుముందు కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. మహిళగా మీ ముందుకు వచ్చానని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రధాని మోడీ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేస్తు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామన్నారు. సుధీర్ఘకాలంగా పార్టీపని చేస్తూ తనకు టికెట్ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సెక్షన్ ఇంఛార్జ్ ఎమ్మెల్సీ రవికుమార్, అసెంబ్లీ ప్రచారి ఈవీ రమేష్, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అంబళ్ళ నరేష్, బాల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, నర్సింగ్ అంజయ్య, కేంద్రఇంఛార్జులు, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# 1635 మంది బైండోవర్: ఎస్పీ



సూర్యాపేట, నవంబర్ 04, (మనం ప్రతినిధి): గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడి, జిల్లా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షట్స్, వివదాలకు పాల్పడే వా రు 1635 మందని గుర్తించి బైండోవర్ చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా చెక్ పో స్టుల నందు పోలీస్ శాఖ సీజ్ చేసిన మొత్తం విలువ రూ. 5,40 కోట్లు అని, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 3 కోట్లు విలువైన 42800 లీటర్ల మద్యం సీజ్ చేశామని, గంజాయి 148 కేజీలు దీని విలువ రూ. 38 లక్షలు, ఆభరణాలు రూ.1,20 కోట్లు, బంగారం 283 గ్రాములు, వెండి 14 5 కేజీలు ఉండగా, డబ్బు రూ.2.63 కోట్లు ఉన్నా యని, ఇతర రూ. 96. 75 లక్షల విలువగల ఎలక్ట్రా నిక్ వస్తువులు, వస్త్రాలు తదితరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వ హాణకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేత



తిరుమలగిరి, నవంబర్ 04, (మనం న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రూ. 20వేల విలువగల స్టడీ మెటీరియల్‌ను 1983-84కు చెందిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం అందజేశారు. దీంతో పాటు ఇతర తరగతుల విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఇతర అవసరాల కొరకు మరో రూ. 40వేలను త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదివి పాఠశాలకు మంచి 10/10 జిపిఎను సాధించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీను కృషిని అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ విద్యార్థులకు చేయుతనుందించిన సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతుళ్లు వీరన్న, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

## మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయండి



ఆత్మకూర్ ఎస్, నవంబర్ 04, (మనం న్యూస్): ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తు మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవంబర్ 11వ తేదిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహేష్, బుచ్చయ్య, బిక్షం, మల్లయ్య,వెంకన్న, నాగరాజు, సూరి, మురళి, మనోజ్, పవన్, వెంకమ్మ, ముత్తమ్మ, లచ్చమ్మ తదితరులు పాల్గోన్నారు.

## రెండవ రోజు సైన్స్ ఎగ్జిబిషన్




సూర్యాపేట టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహి ళా డిగ్రీ కళాశాల సూర్యా పేటనందు సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యూలర్ బయోలజీ ఆధ్వర్యంలో రెండవ రోజు సైన్స్ మోబైల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు జన్యుపరమైన వ్యాధులు, ల క్షణాలు, మేనరికపు వివాహాల వల్ల వలన కలిగే పిల్లలకు వంశపారంపర్యమైన వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడంచాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన గురుకుల కార్యదర్శి, అధనపు కార్య దర్శికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీలా, లక్ష్మయ్య, బిరమ్మ, ఎండి నస్రీన్, రేణుక, సిబ్బంది పాల్గోన్నారు.

# ఐదేళ్ల భవిష్యత్తుకి 23రోజులు కష్టపడండి

- ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండి
- నేలకొండపల్లి, కూసుమంచి బూత్ కమిటీల సమావేశాల్లో తుమ్మల, పొంగులేటి

నేలకొండపల్లి / కూసుమంచి, నవంబర్ 4(మనం న్యూస్)ః ఎన్నికల కురుక్షేత్రానికి ఇంకా తక్కువ రోజులే మిగిలి ఉన్నాయి... ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండి... ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేయండి... తద్వారా ఐదేళ్ల భవిష్యత్తు ఉంటుందని మేము హామీ ఇస్తున్నాం' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామ ఫంక్షన్ హాల్లో, కూసుమంచి మండలంలోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల అవగాహన సమావేశం జరిగింది. వేర్వేరు సమయాల్లో జరిగిన ఈ సమావేశాలకు తుమ్మల, పొంగులేటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో యావత్ తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా వెనుకబాటుకు గురైందని విమర్శించారు. రెండు సార్లు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా ఓట్లు దన్నుకొని ప్రజలను మోసగించేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఈసారి జరగబోయే ఎన్నికల్లో డబ్బు ఎరగా చూపి ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వీటన్నింటిని తిప్పికొట్టాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దాంతో పాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్పించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజలకు ఉదాహరణగా చూపాలని సూచించారు. ఈ 23రోజుల పాటు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్ తో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అమలు బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి
- మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



మధిర, నవంబర్ 4, (మనం న్యూస్): ప్రజా సంక్షేమ పథకాలు అమలు టిఆర్ఎస్ తోనే సాధ్యమవుతాయనిమళ్లీ అధికారంలోకొచ్చే బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరీ సహకారంతో మధిర మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తన ప్రచార కార్యక్రమం సందర్భంగా ప్రజలను కోరారు.తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అని,కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తాం అని, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల రూపాయలు జీవన భృతి అందిస్తాం అని,ఆరోగ్య రక్ష కింద రూ. 15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప కృషి చేస్తామని, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మినీ ట్యాంక్ బండ్, ఇండోర్ స్టేడియం లాంటి అభివృద్ధిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని లింగాల కమల్ రాజు అన్నారు. ఈ సారి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మధిర ఎమ్మెల్యేగా తనను గెలిపించడం ద్వారా మధిర మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా ఆలోచించి ఒక అవకాశాన్ని తనకు కల్పించవలసిందిగా ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బల హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి




మరిపెడ, నవంబర్ 4, (మనం న్యూస్): నామినేషన్ల ప్రక్రియ అవగాహనతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం డోర్నకల్ నియోజకవర్గం రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మరిపెడ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 మీటర్ల పరిధిలో వాహనాలను నిలుపుదల చేయించాలన్నారు.కేవలం మూడు వాహనాలను మాత్రమే పోలింగ్ కేంద్రం పరిధిలోకి అనుమతించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.నామినేషన్లకు గాను నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారులందరూ ఐడి కార్డులు ధరించి ఉండాలన్నారు. ఎన్నికల కేంద్రం పరిధిలో భద్రత పట్టిష్టంగా చేపట్టాలని అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటులను సందర్శించి పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.జిల్లా ఎన్నికల అధికారి వెంట డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగారం గ్రామంలో ఎమ్మెల్యే కూతురు ప్రచారం



మహబూబాబాద్, నవంబర్ 04 (మనం న్యూస్): మహబూబాబాద్ నియోజకవర్గంలోని మహబూబాబాద్ మండలం సింగారం గ్రామంలో ఎమ్మెల్యే బాలత్ శంకర నాయక్ కూతురు తేజస్వి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శంకర్ నాయక్ గెలుపే లక్ష్యంగా గ్రామంలో ప్రతి ఓటర్ని కలిసి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మేనిఫెస్టో ను ప్రతి ఓటర్ కి వివరిస్తూ శంకర్ నాయక్ తనయ (కుమార్తె) తేజస్వి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్ల శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ రంజిత్,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ గ్రామ ఎంపీటీసీ తోట ఏకాంబరందర్శనం రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న సీనియర్ నాయకులు ములకలపల్లి మల్లేష్, మాడుగుల మధుసూదన్ రెడ్డి , గంగుల తేజమ్మ సర్పంచ్ ఎండి కరీం, చెట్ల యాకయ్య, నకరికంటి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు మాజీ సర్పంచ్ దంపతులు విరాళం

తొర్రూరు, నవంబర్ 4, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు - మాధవి దంపతులు రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందచేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారిని సన్మానించి, వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రాలు

- కర్నాటక ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు
- బిఆర్ఎస్ నీచ సంస్కృతికి నిదర్శనాలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ గాలే విస్తుంది
- టిపిసిసి మాజీ కార్యనిర్వాహక అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్




ఖమ్మం, నవంబర్ 4, (మనం బ్యూరో): ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ గెలుపునకు బ్రహ్మాస్త్రాలు అని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ జెట్టి కుసుమ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు అనుకూలమైన గాలి వీస్తుందని రాహుల్ గాంధీ జోడో యాత్రతో అది సాధ్యపడిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రకటించిన ఐదు గ్యారెంటీలతో అధికారం సాధ్య పడిందని ప్రకటించిన విధంగానే ప్రమాణ స్వీకారం రోజునే ఐదు గ్యారంటీ అమలకు సంతకాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిపై తెలంగాణ బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది వారి నీచ సంస్కృతికి నిదర్శనమని హితవు పలికారు. కాంగ్రెస్ పూర్తి చేసిన ప్రాజెక్టులను బిఆర్ఎస్ రీ డిజైన్ పేరుతో వేలకోట్ల స్కాములు చేసిందని తెలిపారు. మేడిగడ్డ కాళేశ్వరం, అన్నారం, సుందిల్ల డ్యాంలు కూడా భవిష్యత్తులో కూడా మంపునకు గురి అయ్యే అవకాశం ఉందని కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు హెచ్చరిస్తున్నారని అన్నారు. తానే ఇంజనీర్ అవతారం ఎత్తి డ్యాములు పై పూర్తి అవగాహన ఉన్నోడిలా ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇప్పుడు కాళేశ్వరం మేడిగడ్డపైలోపంపై ప్ర జలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ను ప్రగతిభవన్ నుండి ఫామ్ హౌస్ కి తోలేందుకు సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరుగారంటీల అమలకు మొదటి సంతకం చేయడం ఖాయమని తెలిపారు. అంతేకాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతిపై ఛార్జ్ షీట్ లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ అధికార ప్రతినిధి బొజ్జా సంధ్యారెడ్డి, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు మాహ్మద్ జావేద్, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మిక్కిలినేని నరేందర్, అబ్దుల్ ఆహాద్, గడ్డికొప్పుల ఆనంద రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్ లో చేరిన 100 కుటుంబాలు
- పాలకుర్తి అడ్డా నాదే అంటున్న ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, నవంబర్ 4, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని అవుతాపురం గ్రామం నుండి కుమ్మరి, గౌడ, యాదవ, మైనార్టీ, రజక సంఘాల నుండి దాదాపు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు, ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి అడ్డా మనదే అని, ఎక్కడినుండో ఇక్కడకు వచ్చి పెత్తనం చెలాయిస్తున్న పరాయి రాజకీయవాదులను తరిమికొట్టాలని, అందుకోసం ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి ప్రతి ఒక్కరు గెలిపించాల్సిన బాధ్యత మీ మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పాలేరు గడ్డ మీద గులాబీ జెండా ఎగరాలి

- ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటా : కందాళ



తిరుమలాయపాలెం, అక్టోబర్ 4, (మనం న్యూస్): మండల పరిధిలోని ఇస్లావత్ తండా దమ్మాయిగూడెం కేశవపురం తెట్టెలపాడు తిప్పారెడ్డిగూడెం జల్లేపల్లి అజ్మీర్ తండా హైదర్ సాయి పేట పడమటి తండా ఆయా గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఒక్కసారి ఆలోచించాలి, ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే ముందు పోలీస్ వాళ్ళను పంపిస్తారు. కానీ నేను నా జనం దగ్గరకు వస్తాను. సమస్య ఎక్కడున్నా నేనే వస్తా, సమస్య ఉందని పారిపోయే వాడు కాదు ఈ కందాళ. మీరు గెలిపించిన ఎమ్మెల్యే నేను..నన్ను అడిగే హక్కు మీకుంది..పని చేసే బాధ్యత నాకుంది..మీ ఆశీర్వాదం ఇలాగే కొనసాగి మళ్లీ ఈ పాలేరు గడ్డ మీద కేసీఆర్ గారి గులాబీ జెండా ఎగరాలి. మీకు మాట ఇస్తున్న ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటాను. వచ్చే వర్షాకాలం లోపు అన్ని సిసి రోడ్లు డ్రైనేజీలు వేయించే బాధ్యత నాది. పాలేరు ప్రజలు నాకు దేవుడు లాంటి వారు. మీరందరూ కలిసి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఎంపీపీ బోడ మంగీలాల్, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు ఎంపీటీసీ పులు గుజ్జు వెంకటేశ్వర్లు, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, అచ్చమ్మ, చంద్రనాయక్, దేవరం దేవేందర్ రెడ్డి, బోడ మంచ నాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, చిర్రా కృష్ణయ్య, పుసులూరి రమేష్ ,ఉన్నం వెంకన్న, జక్కుల వీరన్న, పుసులూరి ధనుంజయ, గుగులోత్ శ్రీను, గుంటి పుల్లయ్య ,లపంగి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం
- నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 4, (మనం న్యూస్): ఖమ్మంలో కొంత మంది సైకోలు, పిచ్చోళ్లు తిరుగుతున్నారని, వారి కోసం పిచ్చాసుపత్రి కట్టిస్తానని మంత్రి, బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సభా స్థలి వద్ద శనివారం జరిగిన మీడియా సమావేశంలో పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగర ప్రజలు వేలదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఇతర అభ్యర్థులకు కూడా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ఆశీర్వాద సభలు ఎలా విజయవంతం అవుతున్నాయో మీకు తెలుసునని, ఈ సభ కూడా విజయవంతం అవుతుందని, అందుకే డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌ను ఎంచుకున్నామని తెలిపారు. ప్రజలు ఆశించిన స్థాయి కంటే ఎక్కువ మంది వస్తారనే అంచనాతో ఉన్నామన్నారు. ఇక్కడ వాకర్స్ కోసం ఒక సభా స్టేజ్ నీ ఏర్పాటు చేశామని, సీఎం కెసిఆర్ భద్రతా దృష్ట్యా చిన్న వేదికను తొలగించామని, తిరిగి ఆ స్టేజ్ ని యధా ప్రకారం నిర్మిస్తామని, దాని కోసం లక్ష రూపాయలు డిపాజిట్ ను కళాశాల అకౌంట్ లో కూడా చేశామని తెలిపారు. ఇది తెలియని కొందరు పిచ్చి వాళ్ళు నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కొంతమంది నన్ను సైకో అంటున్నారు, ఖమ్మం చుట్టూ పక్కల చాలా మంది పిచ్చి వారు, సైకో లు తిరుగుతున్నారు. ఎన్నికల తర్వాత ఆ పిచ్చి వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఒక పిచ్చి వాళ్లందరికి ఆసుపత్రి నిర్మిసామన్నారు. అందులో వాళ్లకు ఆధునిక వైద్యం ఇప్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమే నాశనమైందన్నారు. మేమేమైనా గుడిని కానీ, చర్చిని కానీ, మస్జీద్ లను కానీ కూల్చామా, లేదా తిరిగి మేము ఆ స్టేజ్ నిర్మించబోమని చెప్పామా.. పనికిరాని మాటలు, ఊక దంపుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఖమ్మంలో ఇసుక, మట్టి మాఫియా చేస్తున్నాం అంటున్నారు. ఖమ్మంలో అస్సలు ఇసుక ఎక్కడ ఉంది. గోదావరి, గంగ కృష్ణా నదులు ఉన్నాయా..? ఉన్నది మున్నేరు, అది కూడా రాళ్లతో ఉందని అన్నారు. సిఎం కేసీఆర్ పాల్గొనే ఈ సభకు ప్రజలు ముందస్తుగానే హాజరు కావాలని, 4 గంటల వరకు సభ ముగుస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేస్తున్నామని, సీఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందో రాష్ట్రం మొత్తం అదే విధంగా అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికలు వచ్చాయి అంటే కాంగ్రెస్ వాళ్ళు ఊపుకుంటూ వస్తారని, వాళ్లు ఎప్పుడు కూడా తెలంగాణ ప్రజల గురించి ఆలోచించలేదని అన్నారు. వాళ్ళ పదవులు, అధికారం కోసం తప్పా..కాంగ్రెస్ మంచిగా ఉండి ఉంటే దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ వచ్చేది కాదన్నారు. దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేసే బీఆర్ఎస్ అందరినీ ప్రజలు గెలిపించాలని, ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎల్సి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు





ఏన్కూరు, నవంబర్ 4, (మనం న్యూస్): కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని భీమ్లా తండా, మునియా తండా, భద్రుతండా, ఒంటెగుడిసె, రామా తండా, నాచారం, గంగుల నాచారం, కాలనీ నాచారం, మేడేపల్లి, రేపల్లెవాడ, రాజుల పాలెం, హిమాంనగర్, అక్కినాపురం తండా, భగవాన్ నాయక్ తండా గ్రామాల్లో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత నాచారం శ్రీఅద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మళ్లీ అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని, తద్వారా నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పథకా లనే కాపీ కొట్టి మేనిఫెస్టో రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలకే గ్యారంటీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిం చాలని మదన్ లాల్ కోరారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి చైర్మన్ భూక్య చందులాల్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటి డైరెక్టర్లు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, వర్స మల్లేష్, వినోద్, భూక్య విజయకుమారి, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేముల రమేష్, నాయకులు యండ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, ఏరువ నవీన్, ముదిగొండ నాగేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, శంకర్, నజీర్, వేణు, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తడబడ్డా నిలబడ్డ ఆసీస్..



డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి ఆడిన ఆరు మ్యాచ్లలో ఐదు ఓడిన ఇంగ్లండ్.. పరువు నిలుపుకోవడానికి ఆడుతున్న మ్యాచ్లో ఆసీస్ను కట్టడిచేయడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదు. గత నాలుగు మ్యాచులలో బ్యాటింగ్లో వీరబాదుడు బాదుతున్న ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్తో ఆదిలో తడబడినా మిడిలార్డర్తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు రాణించడంతో ప్రత్యర్థి ముందు పోరాడే స్కోరును నిలిపింది. అహ్మదాబాద్ వేదికగా ఈ ఇరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్ 49.3 ఓవర్లలో 286 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబూషేన్ (83 బంతుల్లో 71, 7 ఫోర్లు), కామెరూన్ గ్రీన్ (52 బంతుల్లో 47, 5 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (52 బంతుల్లో 44) రాణించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్కు ఆదిలోనే డబుల్ స్ట్రోక్ తాకింది. ట్రావిస్ హెడ్ (11)తో పాటు ఈ టోర్నీలో భీకర ఫామ్లో ఉన్న డేవిడ్ వార్నర్ (15)లు విఫలమయ్యారు. ఈ రెండు వికెట్లూ క్రిస్ వోక్స్కే దక్కాయి. 38 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన ఆసీస్ను స్టీవ్ స్మిత్, మార్నస్ లబూషేన్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకోవడంతో పాటు మూడో వికెట్కు 75 రన్స్ జోడించారు.

### బ్రేక్ ఇచ్చిన రషీద్..

అర్ధ సెంచరీ దిశగా సాగుతున్న స్మిత్ను అదిల్ రషీద్ ఔట్ చేశాడు. కొద్దిసేపటికే వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (3)ను కూడా రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన గ్రీన్‌తో కలిసి ఐదో వికెట్కు 61 పరుగులు జోడించిన లబూషేన్ను మార్క్వుడ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. గ్రీన్ – స్టోయినిస్ (35)లు ఆరో వికెట్కు 45 రన్స్ జతచేసి ఆసీస్ను భారీ స్కోరు దిశగా నడిపిస్తుండగా.. డేవిడ్ విల్లే కంగారూలను దెబ్బతీశాడు. 40వ ఓవర్లో గ్రీన్ను ఔట్ చేయడంతో ఆసీస్ ఆరో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కొద్దిసేపు మెరుపులు మెరిపించిన స్టోయినిస్ను వుడ్ ఔట్ చేశాడు. కానీ ఆఖర్లో ఆడమ్ జంపా (19 బంతుల్లో 29, 4 ఫోర్లు) ధాటిగా ఆడి ఆసీస్ స్కోరును 280 మార్కు దాటించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ నాలుగు వికెట్లు తీయగా అదిల్ రషీద్, మార్క్ వుడ్లు తలా రెండు వికెట్లు తీశారు.

# రచిన్ రవీంద్ర సూపర్ సెంచరీ..



### నాలుగొందలు కొట్టిన కివీస్

వరల్డ్ కప్ డబుల్ హెడర్ తొలి మ్యాచ్లో న్యూజిలాండ్ జట్టు నాలుగొందలు కొట్టింది. బెంగళూరులో పాకిస్థాన్ పేస్ దళాన్ని చీల్చి చెండాడిన ఓపెనర్ రచిన్ రవీంద్ర(108 : 94బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్) వరల్ కప్లో మరో సెంచరీ బాదగా.. కెప్టెన్ కేన్ విలియమ్సన్ (95 : 79 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు) ధనాధన్ బ్యాటింగ్‌తో అలరిం చాడు. చివర్లో గ్లెన్ ఫిలిప్స్(41), మార్క్ చాప్మన్ (39), మిచెల్ శాంట్నర్(22 నాటౌట్) బ్యాట్ ఝులిపించడంతో కివీస్.. బాబర్ ఆజాం టీమ్కు 402 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ బౌలర్లలో మహ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లతో రాణించాడు.

### రచిన్ రవీంద్ర(108)

సెమీస్ బెర్తులో నిలవాలంటే గెలవక తప్పని మ్యాచ్లో.. టాస్ గెలిచిన బాబర్ కివీస్ను బ్యాటింగుకు అహ్వానించాడు. బ్లాక్కాప్స్ యంగ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనర్ డెవాన్ కాన్వే(35)తో కలిసి తొలి వికెట్కు 68 పరుగులు జోడించాడు. హసన్ అలీ ఈ జోడీని విడదీసి పాక్‌కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, ఆ తర్వాత కేన్ విలియమ్సన్ రాకతో కివీస్ ఇన్నింగ్స్ టాప్ గేర్లో దూసుకెళ్లింది.

### విలియమ్సన్ (95)

బొటన వేలి గాయం నుంచి కోలుకున్న కేన్మామ అండతో మరింత రెచ్చిపోయిన రవీంద్ర మూడో సెంచరీ బాదాడు. వీళ్లు రికార్డు స్థాయిలో రెండో వికెట్కు 180 రన్స్ జోడించారు. వరుస ఓవర్లలో ఇద్దరూ పెవిలియన్ చేరినా.. తర్వాత వచ్చిన మిచెల్, ఫిలిప్స్, శాంట్నర్ ధాటిగా ఆడి జట్టు స్కోర్ 400 దాటించారు. న్యూజిలాండ బ్యాటర్లు ధాటికి పాస్ స్పీడ్స్టర్ షాహీన్ ఆఫ్రిది 90 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఏడాది 24 వన్డేల్లో అతడు ఒక్క వికెట్ కూడా తీయకపోవడం ఇదే మొదటిసారి.

# పాక్ బౌలర్ల చెత్త రికార్డు..

### పోటీ పడి మరీ పరుగులిచ్చుకున్న పేస్ త్రయం



ఈ ప్రపంచకప్ ప్రారంభానికి ముందు తమది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన బౌలింగ్ యూనిట్ అని, తమ బౌలర్లను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు దడే అని విర్రవీగిన పాకిస్తాన్ జట్టుకు కివీస్ భారీ షాకిచ్చింది. పాకిస్తాన్ పేస్ త్రయం షహీన్ షా అఫ్రిది, హరీస్ రౌఫ్, హసన్ అలీలు వరల్ కప్లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా న్యూజిలాండ్ తో జరుగుతున్న మ్యాచ్లో ఈ ముగ్గురూ పోటీపడుతూ ధారాళంగా పరుగులిచ్చుకున్నారు. పాకిస్తాన్ ప్రధాన పేసర్ షహీన్ అఫ్రిది పది ఓవర్లు వేసి వికెట్లేమీ తీయకుండా 90 పరుగులివ్వగా.. హారీస్ రౌఫ్ పది ఓవర్లు విసిరి ఒక వికెట్ పడగొట్టి 85 రన్స్ ఇచ్చాడు. ఇక హసన్ అలీ.. పది ఓవర్లలో ఒక వికెట్ తీసి 82 పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా వరల్ కప్లో పాకిస్తాన్ తరఫున ఒక మ్యాచ్లో అత్యధిక పరుగు లిచ్చుకున్న బౌలర్ల జాబితాలో పోటీ పడి మరి రికార్డుల కెక్కారు. పాకిస్తాన్ తరఫున వరల్ కప్లో ఒక మ్యాచ్ ఆడుతూ అత్యధిక పరుగులు సమర్పించుకున్నవారిలో హారీస్ రౌఫ్.. కొద్దిరోజుల క్రితమే ఆసీస్‌పై నమోదు చేసిన రికార్డు (పది ఓవర్లలో 83 పరుగులు) ను తానే బ్రేక్ చేశాడు. అంతకంటే ముందు ఈ రికార్డు 2019 లో హసన్ అలీ పేరిట ఉండేది. గత వరల్ కప్లో హసన్ అలీ.. ఇండియాతో మ్యాచ్లో పది ఓవర్లలో 84 పరుగులు ఇచ్చాడు. నేటి మ్యాచ్లో హారీస్ రౌఫ్.. ఈ రిక్కార్డులను బ్రేక్ చేశాడు. హారీస్ రౌఫ్ తర్వాత కొద్దిసేపటికే షహీన్ షా అఫ్రిది.. పది ఓవర్లలో ఏకంగా 90 పరుగులు సమర్పించుకుని పాత రికార్డులన్నింటినీ తుడిపేశాడు. అంతే గాక గత 24 ఇన్నింగ్స్లో ఒక్క వికెట్ కూడా తీయకుండా ఉండటం అఫ్రిదికి ఇదే తొలిసారి.

### వరల్ కప్లో పాకిస్తాన్‌పై ఇదే హయ్యస్ట్ స్కోరు..

ప్రపంచకప్లో పాకిస్తాన్‌పై ఓ జట్టు 400 పరుగులు నమోదు చేయడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆస్ట్రేలియా.. ఇదే వరల్ కప్లో బెంగళూరులో 367 పరుగులు చేయడంఏ ఇది వరకు హయ్యస్ట్ స్కోరు. మొత్తంగా వన్డేలలో అయితే 2016లో ఇంగ్లండ్ జట్టు.. నాటింగ్హామ్ వేదికగా జరిగిన మ్యాచ్లో 444 పరుగుల భారీ స్కోరు చేసింది.




# గెట్ రెడీ ఫోక్స్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రం 'గుంటూరు కారం'. ప్రస్తుతం ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ఓ అప్డేట్ సోషల్ మీడియాను ఊపేస్తున్న విషయం తెలిసిందే. ఈ సాంగ్ సోషల్ మీడియాలో లీక్ అవ్వడంతో మేకర్స్ వేగం పెంచారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ అనౌన్స్మెంట్ చేశారు. ఎప్పుడెప్పుడా అంటూ మహేష్ ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న గుంటూరు కారం ఫస్ట్ సింగిల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. 'ధమ్ మసాలా' అంటూ సాగే ఈ సాంగ్ను వచ్చే మంగళవారం (నవంబర్ 07) రిలీజ్ చేయబోతున్నారు. అయితే అంతకంటే ముందే ఫ్యాన్స్ను ఖుషి చేయడం కోసం మరో అప్డేట్ ఇచ్చారు. ధమ్ మసాలా సాంగ్ ప్రోమోను చిత్రబృందం నేడు ఉదయం 11:07 గంటలకు విడుదల చేయనుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సంబంధించి నాలుగు పాటలకు సంబంధించిన మేకింగ్తో పాటు ఓ చిన్న టాకీ పార్టు ఉందట. త్రివిక్రమ్ కూడా ఈ సారి బాబును మాములుగా చూపించట్లేదని ఇన్సైడ్ టాక్. అతడు, ఖలేజా సినిమాలో క్యారెక్టర్లకు మాస్ తోడైతే ఏ రేంజ్లో ఉంటుందో మహేష్ రోల్ ఆ రేంజ్లో ఉంటుందట. ఇక ఆ మధ్య విడుదలైన గ్లింప్స్‌కు వీర లెవ ల్లో రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్‌కు జోడీగా శ్రీలీల, మీనాక్షీ చౌదరీలు నటిస్తున్నారు. థమన్ స్వరాలందిస్తు న్నాడు. హారికా అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

**మనం సినిమా** manamcinema

# అలాంటి అనుభూతి కలిగింది



2002లో 'మౌనం పేసియాదే' అనే తమిళ సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది త్రిష. అంటే కథానాయికగా తన ప్రయాణానికి 21ఏండ్లు. హీరోయిన్‌గా రెండు దశాబ్దాల పైన కెరీర్ అంటే చిన్న విషయం కాదు. ఈ క్రెడిట్ చాలా తక్కువ మంది కథానాయికలకు మాత్రమే ఉంది. పైగా నేటికీ త్రిష స్టార్ హీరోయినే. ఇప్పటికీ విజయాలను అందుకుంటూనే వుండటం విశేషం. మొన్న 'పొన్నియన్ సెల్వం' సిరీస్‌తో వరుసగా రెండు విజయాలు అందుకోగా, ఇప్పుడు 'లియో'తో మూడో హిట్ కొట్టి, ఈ లేట్ వయసులో కూడా హ్యాట్రిక్ సొంతం చేసుకుంది త్రిష. ఇదిలా వుంటే.. తన రీసెంట్ హిట్ 'లియో' విజయోత్సవంలో భాగంగా హాజరైన త్రిష వేదికపై ఆసక్తికరంగా మాట్లాడింది. 'కొన్నేళ్ల విరామం తర్వాత స్కూల్ ఫ్రెండ్స్ కలిస్తే ఎలాంటి అనుభూతి కలుగుతుందో విజయ్‌తో సినిమా చేస్తుంటే నాకు అలాంటి అనుభూతి కలిగింది. నా కెరీర్‌లో ఎక్కువ సినిమాలు తనతోనే చేశాను. విజయ్ సింప్లిసిటీ, పనిపై తనుపెట్టే ఎఫెర్ట్ వేరెవరి దగ్గరా చూడలేం. నా చిరకాల మిత్రుడితో మళ్లీ ఓ సినిమా చేయాలనుంది. ఆ కోరిక ఎప్పుడు తీరుతుందో' అంటూ ఉద్వేగంగా మాట్లాడింది త్రిష. ఆమె మాటలు తమిళ మీడియాలో ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి.

# స్వయంభు కోసం నిఖిల్ కఠోర శిక్షణ..!




మన టాలీవుడ్‌లో ఉన్నటువంటి యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్‌లో తన సినిమాలతో టాలీవుడ్ ఆడియెన్స్‌కి ఎప్పటికప్పుడు మంచి థ్రిల్‌ని అందిస్తూ వస్తున్నా నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా ఒకడు. మరి తాను ఇప్పుడు చేస్తున్న ఓ భారీ పాన్ ఇండియా చిత్రమే స్వయంభు. దర్శకుడు భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతూ ఉండగా నిఖిల్ మొదటిసారి ఓ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. మరి ఈ రోల్ కోసం ఇది వరకే నిఖిల్ చాలా కష్టపడుతున్నట్టుగా పలు వీడియోస్‌ని కూడా షేర్ చేసాడు. మరి అలా లేటెస్ట్‌గా అయితే తన కత్తి సాము ఎలా ఉండబోతుందో దానికి ఎలాంటి ట్రైనింగ్ తీసుకుంటున్నాడో మరో వీడియోతో తెలిపాడు. దీనితో నిఖిల్ ఈ సినిమా కోసం ఎంత హార్డ్ వర్క్ చేస్తున్నాడో అర్ధం అవుతుంది. మరి ఇవన్నీ కలిపి సినిమాలో అయితే మాంచి క్రేజీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండబోతున్నాయి అనేది కూడా కన్ఫామ్ అవుతుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.